సంపుటి : 2 నవంబర్ -2010 సంచిక : 3 Price-Rs. 20/-

# అద్భుతఘడియ

మాసపత్రిక

ADHBHUTHAGHADIYA

## పులివెందులలో ఏ క్రైసవ మహాసభలకు యింత మంది ప్రజలు రాలేదు

-డా.పురుషోత్తం రెడ్డి(సభల కన్వీనర్)



సుస్వాగతం



దైవసేవకులు.బిషప్.డా. M.S. శాంతవర్ధన్ గారిచే దైవసందేశాలు



Music director డా.జేకి గారి ఆధ్వర్యంలో సంగీత విభావరి



గానం




శ్రీ వివేకానంద రెడ్డిగారిచే శుభాకాంక్షలు



M.L.C.గారికి ప్రత్యేక ప్రార్థనాశీస్సులు




మాజీ M.L.A. ప్రస్తుత సభల కన్వీనర్ డా.పురుషోత్తమ రెడ్డి గారికి అభినందనలు



వారికి ప్రత్యేక ప్రార్థనలు



షాలి గారిచే సన్మానం



ఆదివారం ఆరాధనలో చర్చిలో క్రికిరిసిన ప్రజలు



సంఘకాపరి రెవ.ఐజక్



శాంతవర్ధన్ గారిచే దైవసందేశం



## పరిశుద్ధాత్మ ప్రభంజనం



ఆదివారం ఆరాధనలో చర్చిలో క్రిక్కిరిసిన ప్రజలు



సంఘకాపరి రెవ.ఐజక్



శాంతవర్ధన్ గారిచే దైవసందేశం



## పరిశుద్ధాత్మ ప్రభంజనం

















M.L.C.శ్రీ వివేకానంద రెడ్డి దంపతులతో దైవజనులు

మాజీ M.L.A. డా.పురుషోత్తం రెడ్డి గారితో దైవజనుని కుమారులు షాలి జేకి





కీ॥శే॥ Dr.Y.S. రాజశేఖర్ రెడ్డిగారి మేనత్తలు శ్రీమతి కమలమ్మ శ్రీమతి రాజమ్మగార్లతో
మరియు అబుదాబి ఇంజనీర్ శ్రీ ప్రభాకర్ కుటుంబంతో దైవజనులు శాంతవర్ధన్ గారు. ప్రార్థనలు






కడపలోని అద్భుత ఘడియ కుటుంబాలు కొన్నిటితో దైవజనులు






అత్యవసర ప్రార్థనా సహాయానికి ఫోన్లు : 0863-2354536, Cell : 9848113886

## అద్భుతఘడియ T.V. కార్యక్రమాలు



| ప్రతి సోమవారం ఉదయం గం. 6-30 ని.ల కు శుభవార్త T.V. ఛానెల్లో | ప్రతి మంగళవారం ఉదయం గం. 6-30 ని.ల కు ఆరాధన T.V. ఛానెల్లో | ప్రతి శుక్రవారం రాత్రి 8 గంటల నుండి 8.30 ని.ల వరకు రక్షణ T.V. ఛానెలో | ప్రతి శనివారం రాత్రి 7.30 గంటల నుండి 8 గంటల వరకు సువార్తవాణి T.V. ఛానెల్లో గుంటూరుజిల్లా |
|---|---|---|---|

Regd. No. : GTR/58/2009-2011
RNI. No. : APTEL/2008/26593

To

If undelivered please return to :
ADBHUTHA GHADIYA
P.O. Box - 306,
Kannavarithota 4th Line,
GUNTUR - 522 004. A.P. INDIA

Printed at : Prasanthi Graphics, Kannavari Thota, 6th Line, GUNTUR - 522 004.

# అద్భుతఘడియ

Volume-9, May 2010

Chief adviser



అడ్రస్ :
**అద్భుతఘడియ**
**మాస పత్రిక**
**పోస్ట్‌బాక్స్ -306**
**హేనా మేన్షన్స్**
**222, కన్నావారితోట 4వ లైను,**
**గుంటూరు - 522004.**
A.P. ఇండియా

**సంవత్సర చందా రూ. 200/-లు.**
**విడిప్రతి రూ. 20/-లు**



## సంపాదకీయ శుభసందేశం

ప్రభువైన యేసుక్రీస్తు వారి ఘనమైన నామములో మన పాఠకులందరికీ శుభాకాంక్షలు.

తిట్టే నోరు, కొట్టే చేయి, తిరిగే కాలు వూరకుండవు అనేది లోకనానుడి. అయితే ప్రభుని పరిచర్య నిమిత్తం భూదిగంతాల వరకూ తిరిగే కాళ్లు, సువార్త ప్రకటించే పెదవులు, పరిచర్య జరిగించే చేతులు వూరకనే వుండవు అనేది దైవజనులు శాంతవర్ధన్ గారి విషయంలో ఎంతో అనుభవ పూర్వకమైన సత్యం.

దాదాపు అక్టోబర్ నెలంతా వారు 3 North Eastren రాష్ట్రాల్లో ఘనమైన ప్రభుని సేవ జరిగించారు. కాలు అసౌఖర్యం వున్నా వారు కొన్ని వేల అడుగుల ఎత్తులో వున్న దుర్గమమైన నాగాలాండ్ అడవులలోనికి వెళ్లి వొకప్పుడు Head hunters (తలలు నరికే కొండ జాతుల మధ్య) ఎంతో గొప్పసేవ జరిగించారు. పరిశుద్ధాత్ముడు ఉజ్జీవ జ్వాలలను రగిలించి వారినెంతగానో ప్రభావితం చేశాడు. అక్కడి ప్రజలు మొట్ట మొదటి సారి పరిశుద్ధాత్మ ప్రభంజనాన్ని రుచి చుశారు. యేసు ప్రభువువారు దైవజనులు శాంతవర్ధన్ గారి పరిచర్య ద్వారా అక్కడ అనేకమైన అద్భుతాలను జరిగించారు. అస్సాం రాష్ట్రంలోని గౌహతి రాజధాని పట్టణంలో 49 సంవత్సరాల వయసుగల బాప్టిస్ట్ సంఘంలో శాంతవర్ధన్ గారు, వారి బృందము 3రోజులు అద్భుతమైన శుభసందేశ ఉజ్జీవ స్వస్థత మహాసభలు జరిగించారు, ఆశ్చర్యకరంగా మల్లిగావ్‌లోని అన్యులనేకులు రైల్వేగెస్ట్‌హౌస్‌లోని శాంతవర్ధన్ గారి వద్దకు వచ్చి ఎంతోతగ్గింపుతో మోకరించి ప్రార్ధనలు చేయించుకున్నారు.అస్సాంలోని పరిచర్యకు అత్యున్నత రైల్వే అధికారి శ్రీ P. రత్న రాజు గారు I.R.S యిచ్చిన సహకారం మరువలేనిది. ఆయన వితరణను అనేకులు బహుగా శ్లాఘించారు. దైవజనులు శాంతవర్ధన్ గారిని గూర్చి బహుదూరం నుండే వారు శ్రద్ధ వహించి గౌహతిలోని వారి అనునాయుల ద్వారా సకల సౌకర్యాలను కలుగజేసి అక్కడ తెలుగువారి మధ్య శుభసందేశాలు వినిపించబడడానికి, దేవుని ఆశీస్సులు అక్కడి సంఘంలోని చిరుఉద్యోగులు, నిరుపేదల మధ్య కురిపించబడడానికి, ముఖ్యంగా అన్యులు ప్రభుని మహిమను శాంతవర్ధన్‌గారి సభలద్వారా గుర్తించడానికి కారకులయ్యారు.మేఘాలయ రాష్ట్రంలోని గొప్ప వ్యాపారవేత్త మరియు రాష్ట్ర హోంమంత్రిగారి కుమార్తె శాంతవర్ధన్ గారి బృందానికి ఎంతగానోసహాయం అందించారు. నాగాలాండ్‌లోని అతిపెద్ద పట్టణం దిమాపూర్‌లోని స్టేడియంలో జరిగిన సభలలో జిల్లా కలెక్టర్ స్వయంగా ఆసక్తి కలిగి కుటుంబ సమేతంగా పాల్గొని దైవజనులు శాంతవర్ధన్ గారి పరిచర్య తనకెంత ఆశీర్వాదకరంగా వుందో వివరించడం అనేకులను విభ్రాంతులుగా చేసింది. ఈ వివరాలన్నీ వచ్చే సంచికలో మీరు అందుకుంటారు. ఇంత గొప్ప పరిచర్య జరగడానికి కారణం కేవలం దేవుని కృప, మీ ప్రార్ధనా సహకారాలే అని చెప్పక తప్పదు. ప్రభువుమిమ్మును దీవించును గాక!

**ఇట్లు మీ ఎడిటర్ షాలి**

## ముఖ్య గమనిక

**పరిచర్యకోసం మీ కానుకలను, క్రాస్‌చేసిన మీ చెక్కులను, డ్రాఫ్టులనుGood News Messengers పేరున తీసి రిజిస్టర్డ్ పోస్ట్‌లో క్రింది అడ్రసుకు పంపండి. ఆన్‌లైన్ ద్వారా డబ్బు పంపేవారు వొక పోస్ట్ కార్డ్‌పై ఆ వివరాలను మాకు తెలియచేయాలి.**

**బిషప్ డా॥ M.S. .శాంతవర్ధన్ డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్, కన్నావారితోట 4వ లైన్, గుంటూరు-522004**

**ఈ పత్రిక సంవత్సరమంతా మీ గృహాన్ని దర్శించాలంటే నేడే మీ సంవత్సర చందా రూ. 200/-లు పంపించమనవి.**

ఆన్‌లైన్‌అకౌంట్ నెం. 1 01 4 5 2 6 2 3 1 1

గుంటూరు నగరంపాలెం బ్రాంచి నంబర్ 4104 అకౌంట్ హోల్డర్ M.S.శాంతవర్ధన్ గారు

గమనిక : Online ద్వారా డబ్బు పంపేవారు ఖచ్చితంగా ఎప్పుడు, ఎంత డబ్బు ఎందుకు మాకు పంపారో వొక Post Card ద్వారా మాకు తప్పనిసరిగా తెలియజేయాలి.

## Wedding Bells Congratulations

1. Dr.Beulah weds Dr.Venkata Swamy at Sanga reddy,2. kalyan weds sravani at guntur.

3. Byed eliyas Sasha weds mohammed khalilullah‹e at guntur.

## ప్రభువునందు మృతులు ధన్యులు

**1.శ్రీ. సీతారామారావ్, సికింద్రాబాద్**

**గమనిక :- పాఠకులు ఈ కుటుంబసభ్యుల ఆదరణ నిమిత్తం ప్రార్థించండి. ఈ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం. - ఎడిటర్.**

## 2010 అక్టోబర్ – బైబిల్ క్విజ్ సమాధానాలు

(1)యెష7:14, (2) 1సమూ8:11,(3) న్యాయా6:32,(4) 1రాజు5:9,10 (5) యెహో1:6,(6) లేవి10:2, (7) అపొ.కార్య.10,(8) జెకర్యా1:18, (9) 2రాజులు 20:5,(10) 1సమూ25:37.

**విజేతలు : ఎవరూ లేరు**

## 2010–నవంబర్ బైబిల్ క్విజ్ ప్రశ్నలు

(1) అప్పు చేయు వాడు ఎవరికి దాసుడు? (2) ఏ సేవకుడు ఏ ఇద్దరికి దాసుడుగా వుండనేరదని ప్రభువు చెప్పాడు? (3) అన్నిటికంటే ఎక్కువగా మనం ఆశించవలసిన కృపావరం ఏమిటి? (4) శోధన జయించు వారికి దొరికే బహుమానం ఏమిటి? (5) మనం ఏమి చేస్తే యేసుకు స్నేహితులం అవుతాము? (6) మనం తీగలమయితే యేసు ప్రభువు ఏమిటి? (7) ప్రభువు మన కాపరి ఐతే మనం ఆయనకి ఏమవుతాం? (8) పేతురు,యాకోబులు చేపలు పట్టే జెబదయకుమారులా? (9) ఓబద్యా ప్రవచనం ఎవరి కోసం యివ్వబడింది? (10) ఆరంభంలో ఎందరు అపోస్తలులు వున్నారు?
మీ సమాధాన పత్రాలు నవంబర్ 20 వ తేదీలోగా మాకు చేరేటట్లు 5 రూ॥ల రెండు పోస్టల్ స్టాంపులు కూడా మాకు జతచేసి పంపాలి. మా అడ్రస్ : అద్భుతఘడియ, బైబిల్ క్విజ్, P.O. Box : 306, గుంటూరు–522 004. ఇండియా.

## మీ బిడ్డలను మన అద్భుతఘడియ YOUNG PARTNERS పథకంలో నేడే చేర్చండి

మీ బిడ్డల బంగారు భవిత నిమిత్తం నేడే మీ పిల్లలను మన అద్భుతఘడియ Young Partners Plan లో చేర్పించండి. Good News పరిచర్య నిమిత్తం వొక్కొక్కరికి రూ. 2000/–లు కానుకతో పాటు ఆ బిడ్డ నేటి 2 Passport Size ఫోటోలు, పుట్టినతేది, చదువు, వారి జీవితానికి అవసరమైన అక్కరలను వివరంగా మాకు వ్రాసి పంపండి.

**గమనిక :** ఈ కానుక మొత్తానికి 4 కంతులలో కూడా వొక్కొక్కటి రూ. 500/–లు చొప్పున పంపవచ్చును.

### మీ కానుకలు పంపాల్సిన విధానం

Good News Messengers వారి 12 రకాల పరిచర్యల నిమిత్తం మీ చెక్కులు, డ్రాఫ్టులు Good News Messengers పేరు మీద క్రింది అడ్రసుకు పంపండి.

**బిషప్ డా॥ M.S. శాంతవర్థన్ డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్,**

**ఎల్షడ్డాయ్‌చర్చి, 222 కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522 004. ఆంధ్రప్రదేశ్. ఇండియా.**

గమనిక : మీ **M.O.** లు కూడా పై అడ్రసుకు పంపవచ్చును.

## అద్భుతఘడియ సంవత్సరచందా

కొన్ని వేల మంది నేటి వరకూ ఈ పత్రికను ఉచితంగా పొందుతూనే వచ్చారు. సంవత్సర చందా రూ. 200/–లు తక్షణం చెల్లించమని కొంతమందికి ఉత్తరాలు కూడా వ్రాశాము. ఈ విన్నపం చదివిన వెంటనే పత్రిక సంవత్సర చందా రూ. 200/–లు M.O. పంపించమనవి. లేకుంటే యిదే మీరు అందుకునే ఆఖరి పత్రిక అవుతుంది. – ఎడిటర్

# ఈ మాసం దైవసందేశం **ఎందుకు భయం?**



ఓ మనసా భయమేలనే? ఓ మనస దిగులేలనే? నమ్మదగిన యేసుండు నీకుండగా? అనే పాట నేను ఆత్మనడుపుదలతో వ్రాసుకున్నాను.

## Fear is a spririt-an evil spirit

**(బిషప్ డా॥శాంతవర్ధన్ గారు)**

## (భయమనేది వొక దురాత్మ)

భయమనేది వొక దురాత్మ అనే విషయాన్ని మనకు క్రిందయివ్వబడిన వాక్యం ద్వారా స్పష్టంగా మనకు కనిపిస్తోంది "యెహోవా ఆత్మ సౌలును విడిచిపోయి యెహోవా యొద్దనుండి దురాత్మ యొకటి వచ్చి అతని వెరపింపగా" (1సముయేలు16;14) ఈ వాక్యం మన మనసులో అనేకమైన ప్రశ్నలను ఉత్పన్నం చేస్తోంది.

దేవుడు దురాత్మలను పంపుతాడా? మరి దేవుని యొద్దనుండి వొక దురాత్మ వచ్చి పౌలును వెరపించడమేంటి? పరిశుద్ధాత్ముడు ఎందుకు రాజైన సౌలునుండి Withdran అయిపోయాడు? అనే అనేక ప్రశ్నలు ఆలోచించేతత్వం వున్న ప్రతి మనిషిలో చెలరేగక మానవు.దేవుడు దురాత్మలను పంపడు కానీ దైవజనులకు అక్రమకారులను సాతానుకు అప్పగించే అధికారం వుందని మనం మరచి పోకూడదు,

ఆ సత్యాన్ని క్రింది వాక్యాలు మనకు బయల్పరుస్తున్నాయ్. "ఏమనగా, ప్రభువైన యేసు దినమందు వాని ఆత్మ రక్షింపబడునట్లు శరీరేచ్ఛలు నశించుటకై మన ప్రభువైన యేసు క్రీస్తు నామమున మీరును, నా ఆత్మయు మన ప్రభువైన యేసు క్రీస్తు బలముతో కూడి వచ్చినప్పుడు, అట్టి వానిని సాతానునకు అప్పగింపవలెను." (1కొరింధి5;4)

"అట్టి మనస్సాక్షిని కొందరు త్రోసివేసి, విశ్వాసవిషయమై ఓడ బద్దలై పోయిన వారివలె చెడియున్నారు. వారిలో హుమెనైయును అలెక్సంద్రును ఉన్నారు; వీరు దూషింపకుండ శిక్షింపబడుటకై వీరిని సాతానునకు అప్పగించితిని." (1తిమోతి1;19-20)ఇంతకూ దేవుని ఆత్మ సౌలును ఎందుకు విడిచిపోయినట్లు? సౌలు జీవితంలో సంపూర్ణ విధేయత అనేది లేకుండా పోయింది. దేవుని ఆజ్ఞలను కొంత మేరకు మాత్రమే శిరసావహించే వాడు.తన అక్రమ కార్యాల ద్వారా దేవుని పరిశుద్ధాత్ముని దు:ఖపెడ్తూ వచ్చాడు.

దేవుని వలన మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మునికి మన దేహం ఆలయం. (1 కొరింధి 6:19). ఎవడైనా దేవుని ఆలయాన్ని పాడు చేస్తే,దేవుడువాన్ని పాడుచేస్తాడు.(1కొరింధి 3:15-16). మొదటి దశలో అవిధేయులు దేవుని ఆత్మను నొప్పించడం ప్రారంభిస్తారు.(ఎఫెసి 3:15-16). తర్వాత అనేక విషయాల్లో పరిశాద్ధాత్ముని ఎదిరిస్తారు (అపో.కార్య. 7:51). చివరకు ఆత్మ దీపం ఆరిపోతుంది(1థెస్స 5:13).

అమాలేకీయులందరినీ నాశనం చేసి వారి ఆస్థిపాస్థులను కూడా నిర్మూలించమనేది దేవుని ఆజ్ఞ. అయితే సౌలు రాజు అమాలేకీయుల రాజైన 'అగగు'ను చంపలేదు, పైగా శపితమైన వాటిలోనుండి బలిసిన గొర్రెలను,ఎడ్లను దేవుని ఆజ్ఞను అతిక్రమించి తెచ్చుకున్నాడు. ఎందుకలా తెచ్చుకున్నావని ప్రవక్తయైన సమూయేలు ప్రశ్నిస్తే 'నీ దేవునికి బలియివ్వటానికి తెచ్చామని' తనతప్పు కప్పి పుచ్చు కొనే ప్రయత్నం చేశాడు సౌలు రాజు, దేవాలయాలుకట్టించడానికి,దేవుని సేవ చేయడానికి లంచాలు తీసుకుంటున్నామని కొందరంటుంటారు. అట్టి అర్పణలు.బలులు దేవునికిష్టమా?.దేవుడుసౌలుతో ప్రవక్త ద్వారా ఏమన్నాడో చూడండి."అందుకు సమూయేలు- తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుట వలన యెహోవా సంతోషించునట్లు,ఒకడు దహనబలులను బలులను అర్పించుటవలన ఆయన సంతోషించునా? ఆలోచించుము, బలులనుఅర్పించుటకంటె ఆజ్ఞను.గైకొనుటయు, పొట్టేళ్ల క్రొవ్వు అర్పించుటకంటె మాట వినుటయు శ్రేష్ఠము. తిరుగుబాటుచేయుట సోదెచెప్పుట యను పాపముతో సమానము; మూర్ఖతను అగపరచుట మాయావిగ్రహము, గృహదేవతలను పూజించుటతో సమానము. యెహొూవా ఆజ్ఞను నీవు విసర్జించితివి గనుక నీవు రాజుగా వుండకుండ ఆయన నిన్ను విసర్జించెను."(1 సమూ 15:22-23).దేవుని ఆజ్ఞను విసర్జించి సౌలు దైవాభిషేకాన్ని కోల్పోయాడు. అయినా వొకప్పుడు అభిషేకించబడిన వాడు కాబట్టి దురాత్మ దేవుని యొద్ద సెలవు తీసుకొని మరీ సౌలురాజును వెరపించడానికి బయల్దేరాడు.దేవుడు మనకు పిరికితనం గల ఆత్మ నివ్వడు. శక్తి,ప్రేమ,ఇంద్రియ నిగ్రహం గల ఆత్మనే దయచేస్తాడు. (11 తిమోతి 1:7).భయమనేది వొక దురాత్మ గనుక యేసు నామమున దురాత్మను వెళ్లగొడ్తే అది పారిపోతుంది.

కానీ ముందు దేవునికి లోబడి అప్పుడు దురాత్మను ఎదిరిస్తే అది పారిపోతుంది. (యాకోబు 4:7),(అపో.కార్య. 19:13-17).లేకుంటే స్కెవయ అనే యాజకుని 7 మంది కుమారులకు జరిగినట్లు అది నీమీదికి లంఘించి నీ బ్రతుకునుచిన్నాభిన్నం చేస్తుంది. దేవుడెవరో,దేవుని పిల్లలెవరో సాతానుకు బాగా తెలుసు.(అపో.కార్య. 16:11).

## భక్తులకు కూడా భయాలుంటాయా?

గొప్ప గొప్ప భక్తులకు కూడా భయాలుంటాయనే సత్యాన్ని మనం బైబిల్ గ్రంధంలో చూస్తున్నాం. వారి భయాలు వివిధ రకాలు.

**అబ్రహాము:** తనకు వయసు మీరిపోతున్నందువలన తనకు పిల్లలు పుట్టరేమో, తన యావదాస్తికి తన దాసుడే హక్కు దారుడవుతాడేమోనని బహుగా భీతిచెందాడు.తాను పరదేశంలో వుండగా దేవుని ఎరుగని ఆ దేశస్థులుమహా అందగత్తె అయిన తన భార్య శారాను బట్టి తనను చంపుతాడేమోనని కూడా బహుగా భయపడ్డాడు. కానీ దేవుడు శారా మీద యితరులు చేయి వేయకుండా కాపాడాడు.

**ఇస్సాకు:** భార్య రూపవతిశత్రు' అనేది వొక నానుడి.అందమైన భార్య భర్తకు విరోధిలాంటిదని దాని అర్ధం. ఇస్సాకు కూడా భార్య విషయం తన తండ్రి వలెనే భయపడ్డే దేవుడు ఇస్సాకు భార్య పరులవశాన పడకుండా కాపాడాడు.

**ఏలియా:** ఆకాశం నుండి అగ్ని రప్పించిన ప్రవక్త ఏలియా! వర్షాన్ని మూడున్నర సంవత్సరాలు బంధించి తిరిగి విడుదల చేసిన ప్రవక్త ఏలియా! అటువంటి ధైర్యశాలిని చంపుతానని దుష్ట స్త్రీయైన ఎజబేలు భయపెట్టడంతో ఏలియా మరణభయంతో పారిపోయి దేవుని సన్నిధిలోనికి చేరి తనకు VOLUNTARY RETIREMENT దయచేయమని దేవుని వేడుకున్నాడు.అయితే మహా ప్రేమామయుడు, కృప గలిగిన దేవుడు ఏలియాకు మరణం సంభవించకుండా చేసి సశరీరునిగానే పరలోకానికి తరలించాడు. హల్లెలూయా!

**దావీదుః** అకారణంగా దావీదును తరిమి చంపడానికి ప్రయత్నించిన సౌలురాజు చేతి నుండి దేవుడు దావీదును కాపాడాడు. దావీదును తరిమిన సౌలు రాజే నశించిపోయాడు.

**హిజ్కియాః** వొక బెదిరింపు ఉత్తరం వ్రాసి శత్రు రాజు హిజ్కియాను విపరీత భయాందోళనలకు గురిచేయగా, అతడు ఆ ఉత్తరాన్ని దేవుని సన్నిధిలో వుంచి ప్రార్ధించి ప్రభుని పాదాలనాశ్రయించినప్పుడు దేవుడొక దూతను పంపి వొక్క రాత్రిలోనే హిజ్కియా శత్రువులలో ఒక లక్షా 85 వేలమందిని హతం చేయించి హిజ్కియాను,అతని ప్రజలను రక్షించాడు. హిజ్కియా మరణకరమైన రోగంతో,మరణభయంతో నిండివున్నప్పుడు దేవుడతని కన్నీటి ప్రార్ధనను ఆలకించి అతని స్వస్థపరచి అతని ఆయుష్షును 15 సంవత్సరాలు పొడిగించాడు.

## యేసు ప్రభుని శిష్యులు - యితరులు

గాలి తుఫానుకు తాముప్రయాణం చేస్తున్న దోనె బ్రద్దలయ్యే స్థితికి వచ్చినప్పుడు శిష్యులు ప్రాణభయంతో కేకలు వేశారు. భూమిని, సముద్రాన్ని,అందలి సమస్తాన్ని, సర్వ సృష్టిని సృజించిన సృష్టికర్తయైన ప్రభువు తమతోపాటు దోనెలోవుండగా తమకేఆపద సంభవించదని వారు విశ్వసించలేకపోయారు.అలాగే పాతనిబంధనలో ఐగుప్తు నుండి విమోచించబడిన ఇశ్రాయేలీయులనుఫరో సైన్యం తరిమినపుడు,ఎదురుగా ఎర్ర సముద్రమున్నప్పుడు వారు భయంతోకేకలు వేసి, మోషేపై సణిగి శత్రువులకు లొంగిపోవడానికి సిద్ధపడ్డారు.యేసు ప్రభుని మరణం తర్వాత శిష్యులు భయకంపితులై గదిలోదాక్కున్నారు.పునరుత్థానుడైన ప్రభువు వారికి దర్శన మిచ్చి వారికి సమాధానాన్ని ప్రకటించి ఆత్మను పొందమని ఆదేశించాడు. పరిశుద్ధాత్మనుపొందిన శిష్యులు ఎవరికి భయపడక బలంగా సువార్తను ప్రకటించారు. ప్రాణాలను సైతం ప్రభుని సేవలో ధారవోయడానికి తర్వాత వెనుకాడలేదు.పాతనిబంధన గ్రంధంలో చనిపోయిన వొక శిష్యుని భార్య తన బిడ్డలను అప్పులిచ్చిన వారు బానిసలుగా పట్టుకెళ్లిపోతారేమో అని బహుగా భయపడింది. కానీఆమె దగ్గర మిగిలివున్న కేవలం కొంత నూనెనుయితర పాత్రలలో కుమ్మరించమన్నప్పుడు ఆ కొద్ది నూనె విస్తారమై, వారికిక పాత్రలు లేకపోయేంత వరకు ధారగా నూనె కుమ్మరించబడి ఆ సమృద్ధినూనె వారి అప్పులన్నిటినీ తీర్చివేసింది.(2రాజులు 4:1-7). సారెపతు విధవరాలు తనను,తన బిడ్డను కరవు రక్కసి కబలించి వేస్తుందేమోనని భయపడింది. కానీ తన వద్ద మిగిలిన అతి కొద్ది పిండి, నూనెతోచివరి ఆహారం చేసుకొని తాను, తన బిడ్డ మరణించడానికి సమకట్టగా ఏలియా ప్రవక్త అటువంటి పరిస్థితుల్లో

ఆమెను ముందు తనకు అప్పం చేసి తీసుకొని రమ్మని ఆజ్ఞాపించాడు. ఆమె అతనికి లోబడి ముందుఆ ప్రవక్తకు అప్పము చేసి యిచ్చినందున కరవు కాలమంతా దేవుడు ఆశ్చర్యకరంగా ఆమెను, ఆమెబిడ్డను, ప్రవక్తను పోషించాడు. (1రాజులు 17:8-24). ఈ రెండు సందర్భాలలో కూడా దేవుని వద్ద నుండి మనం ఆర్థిక దీవెనలు పొందాలంటే మనం మన లేమిలోనే దేవుని సేవకు కానుకలు యిచ్చి తీరాలనిగ్రహిస్తున్నాం.దేవునిదృష్టిలో బహు దుష్టులు పురుషగాములైన సొదమ వాసులు,నీతిమంతుడైన లోతు కుటుంబంమీద దొమ్మీగా వచ్చిదాడి చేసినప్పుడు దేవుడు ఆశ్చర్యకరంగా అతని కుటుంబాన్ని రక్షించాడు. (ఆది.19:1-22).

మనుష్యులు మనమీదికి లేచినప్పుడు యెహోవా మనకు తోడైయుండని యెడల వారి ఆగ్రహము మనపైని రగులుకొనినప్పుడు యెహోవా మనకు తోడైయుండని యెడల వారు మనలను ప్రాణముతోనే మ్రింగి వేసి యుందురు.(కీర్తన124;1-3)

దేవుని మందిరములో ముఖాముఖిగా సర్వోన్నతమైన సింహాసనం మీద ఆసీనుడైన సర్వశక్తి గల ప్రభువునుచూసి భయంతో యెషయా గడగడలాడి పోయాడు. దేవునిముఖకాంతిలో అతని అపవిత్రత బయల్పడగా ఈరీతిగా కేకలువేశాడు. "నేను-అయ్యో, నేను అపవిత్రమైన పెదవులు గలవాడను;అపవిత్రమైన పెదవులుగల జనులమధ్యను నివసించువాడను; నేనునశించితిని;రాజును సైన్యములకధిపతియునగు యెహోవాను నేను కన్నులార చూచితిననుకొంటిని. (యెషయా6:5).చివరికి ప్రభుని బలిపీఠం పైని ఆత్మాగ్ని జ్వాలలు అతని పెదవులను తాకి పవిత్రపరచి అతనికి ప్రభుని వాక్యం ప్రకటించడానికి కావలసిన అర్హతను దయచేసింది.

అపవిత్రమైన పెదవులతోనశించుచున్న వారికి సువార్త చెప్పడానికి పరుగులెత్తకు! ముందు దేవుని ముఖకాంతిలో, వాక్య వెలుగులో నిన్ను నీవు పరిశీలించుకొని యేసు రక్తంలో కడగబడిన హృదినికలిగి, పరిశుద్ధాత్మగ్నితోకాల్చబడిన పెదవులతో దేవుడు కోరినప్పుడు మనము సువార్తను ప్రకటించటానికి సన్నద్ధులమవుదాం.

సముద్రం మీద నడుస్తూ వస్తున్న యేసు ప్రభుని చూచి భూతమనితలంచి భయంతో కేకలువేశారు యేసు ప్రభుని శిష్యులు. తర్వాత ప్రభుని గుర్తించి,పేతురు ఆయన ఆనతిపైన ప్రభునిచూస్తూ తాను కూడా నీళ్ల మీద నడవడంప్రారంభించాడు(మత్తయి14;25-33) కానీ ఎప్పుడైతే ఎగసిపడే సముద్ర కెరటాలను చూడడం ప్రారంభించాడోఅప్పుడు తాను మునిగి పోవడం ప్రారంభించి భయంతో కేకలు వేశాడు. ప్రభుని చేయూతతో తిరిగి లేచి ప్రభువు నడిపించగా ప్రభునితో పాటు దోనెలోనికి ప్రవేశించాడు.మనంమోషే వలె నిరంతరం అదృశ్యుడైన ప్రభుని పై దృష్టి నిలిపి జీవిత యాత్రలో ముందుకు సాగిపోవాలి. (హెబ్రీ11;27) ఎప్పుడైతే ప్రభుని మీద కాకుండా మన సమస్యల మీద మనం దృష్టి నిలుపుతామో అప్పుడు మనం మునిగి పోవడం ప్రారంభిస్తాం.పేతురు భక్తుడు ప్రాణభయంతో యేసు ప్రభుని ఎరుగనని ముమ్మారు బొంకాడు. అదే పేతురు పరిశుద్ధాత్ముని చేత నింపబడింతర్వాత కొన్ని వేల మంది ప్రజల ముందు నిలువబడి ధైర్యంగా ప్రభుని గూర్చి సాక్ష్యమిచ్చాడు.

## ***భయపడకూడదనేది దేవుని ఆజ్ఞ***

ఎట్టి పరిస్థితుల్లో కూడా భయపడకూడదనేది దేవుని ఆజ్ఞ. మనం భయపడడం ప్రారంభిస్తే తానేమనకు భీతిని కలుగ జేస్తానని ప్రభువు సెలవిస్తున్నాడు. (యిర్మియా1:19).

## ***భయపడకు అనేమాట బైబిల్లో 365 సార్లుంది***

బైబిల్లో భయపడవద్దు అనేమాట 365 సార్లు వ్రాయబడింది. అంటే దాదాపు అనుదినం ప్రభువుమనలను 'భయపడవద్దు' నేను నీకు తోడున్నానని అభయం పలుకుతున్నాడని మనం గ్రహించాలి.

## ***భయపడకుండా మనమేం చేయాలి?***

భయపడకుండా ఆయనలో నమ్మిక వుంచాలని ప్రభువు సెలవిస్తున్నాడు. (మార్కు 5:36). విపత్కర పరిస్థితుల్లో మనకు విశ్వాసం ఎలా కలుగుతుంది? దేవుని వాక్కు వినడం వలన, ఆయన వాక్య వాగ్దానాలు చదివి వాటిని ఎత్తిపట్టి దేవుని యందు నమ్మిక వుంచి దేవుని స్తుతించడం వలన మనకు దైవిక విశ్వాసం ఏర్పడ్తుంది.

ప్రభునియందు నమ్మికలేకుంటే మనలోభయం ఏర్పడ్తుంది(మార్కు 4:40). ప్రభుని భయం మనకు లేకుంటే మనం యితరులకు విపరీతంగా భయపడాల్సి వుంటుంది.మనకు భయాలు కలిగినప్పుడు మనంవాటిని గూర్చి ప్రభుని వద్ద విచారణచేయాలి (కీర్తన 34:4). మన భయ హేతువుకు ఆయన కారణాన్ని తెలియజేసి మన భయాలన్నిటి నుండి ఆయనమనలను విడిపిస్తాడు. మనం దేవుని భయం కలిగి పాపము చేయకుండా మన పడకల మీద నుండగనే మనం

మనహృదయాలలో ధ్యానం చేసుకొని హృదయాన్ని నిబ్బరంగా వుంచుకోవాలి (కీర్తన 4:4). యోబు నిరంతరం అకారణ భయాలతోపీడించ బడ్డుండినందును బట్టి తనకున్న దైవిక పరిరక్షణ(యోబు2;25) ను కోల్పోయాడు.అతని భయాలు వాస్తవ రూపాన్ని ధరించాయ్ అందుకే అతడు అంగలారుస్తున్నాడు. ప్రభుని యందు నమ్మిక వుంచిఆయనకు లోబడి సంపూర్ణంగా ఆత్మ పూర్ణులై పరిశుద్ధులుగా మనం మనకు భీతి కలిగిస్తున్న దురాత్మలను యేసు నామంలోఎదిరించి వాటిని వెళ్లగొట్టాలి. అప్పుడు సాతాను మనయొద్ద నుండి పారిపోతాడు.(యోబు 4:7)

------

## Good News Messengers పరిచర్యలకోసం మీ విరాళాలు

మీ చెక్కులు, డ్రాఫ్టులు Good News Messengers పేరు మీద క్రింది అడ్రసుకు పంపండి.

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్** డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్,

ఎల్షద్దాయ్‌చర్చి, 222 కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522 004.

## మీరు దీవించబడి, లక్షలాదిమందికి ఆశీర్వాదకారకులుగా వుండేమార్గాలు

- ★ నెలకు 600రూ॥లు పంపి వొక అనాధబిడ్డను పోషించండి
- ★ రూ. 10 వేలు పంపివొక అద్భుతఘడియ T.V. కార్యక్రమాన్ని sponsor చేయండి. మీ కుటుంబం ఫోటో పంపితే అది కూడా కార్యక్రమంలో చూపడం జరుగుతుంది.

  దీనివలన మీరు, మీ బిడ్డలు, మీ బిడ్డల బిడ్డలు దైవాశీస్సులు పొందడమే కాకుండా ఈ T.V. కార్యక్రమాల ద్వారా రక్షింపబడి, ఉజ్జీవింపబడే లక్షలాది మందికి మీరు ఆశీర్వాద కారకులుగా వుంటారు.
- ★ మన అద్భుతఘడియ young partners plan (యువతా పథకం) లో మీ బిడ్డలను చేర్చి పరిచర్య నిమిత్తం 2 వేల రూపాయలను (రెండు కంతులలో సైతం కట్టవచ్చు) పంపి మీ బిడ్డల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోండి. ఆ బిడ్డల 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, పుట్టినతేది, చదువు యితర వివరాలు మాకు వ్రాసి పంపండి.
- ★ Good News Messengers వారి House of Hope అనాధశరణాలయంలోని వొక బిడ్డను నెల, నెలా రూ. 600/- లు పంపడం ద్వారా పోషించండి.
- ★ అనంతపూర్ జిల్లా లేపాక్షివద్దగల కంచిక సముద్రం వద్ద నిరుపేద విధవరాలు యిచ్చిన స్థలంలో ఎల్షద్దాయ్ చర్చి భవన నిర్మాణం కై విస్తారమైన కానుకలు పంపండి. దేవుడు మీకు ఇల్లు కట్టిస్తాడు.
- ★ అద్భుతఘడియ T.V. క్లబ్ మెంబర్లుగా చేరి నెల నెలా రూ.100/-లు, రూ.200/-లు, రూ.500/-లు, ..... యిలా దేవుడు మిమ్మును ఆశీర్వదించి ప్రేరేపించిన కొలది పంపి సేవకు సహకరించి దైవాశీస్సులు పొందండి.

## స్థానిక. జాతీయ. అంతర్జాతీయ వార్తలు

- ★ నేటికి ప్రపంచంలో బహు శక్తివంతమైన దేశమైన అమెరికా అధ్యక్షుడు ఒబామ భారత దేశాన్ని సందర్శించారు.
- ★ ఇండోనేషియాలో తిరిగి సంభవించిన సునామిలో అనేకులు మరణించారు.
- ★ ఇరాక్‌లోని వొక చర్చిలోని క్రైస్తవులను టెర్రరిస్టులు బంధించారు. భాద్రతాదళాల కాల్పులలో అనేకమంది పౌరులు, పోలీసులు మరణించారు.
- ★ కమ్యూనిస్ట్ చైనాలో బంధించబడిన ప్రజాస్వామ్య ప్రముఖ ఉద్యమకారునికి నోబెల్ బహుమతి లభ్యమైంది.
- ★ శ్రీ బన్వర్‌లాల్ I.A.S. గారు రాష్ట్ర ఎన్నికల నిర్వహణాధికారిగా నియమితులయ్యారు.
- ★ విపరీతమైన వర్షాలు, వరదలతో ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా, యితర ప్రాంతాలు అల్లల్లాడి పోతున్నాయ్. చేతికందిన పైరు నోటికందకుండా పోయింది.

# శుభసందేశ.స్వస్థత.ఉజ్జీవ మహసభలు

## 3 అద్భుత రాత్రులు(2010 అక్టోబర్ 1,2,3)

**Dr.Y.S.R.కడపజిల్లా పులివెందుల పట్టణంలో**

**(దైవసందేశకులు.బిషప్.డా.M.S.శాంతవర్ధన్,)** **ఆహ్వానం** **(కన్వీనర్.డా.Y.S.పురుషోత్తం రెడ్డిగారు,)**

**గుంటూరు** **C.S.I.చర్చి. పులివెందుల** **పులివెందుల**

2010 అక్టోబర్ 1,2,3 తేదిలలో కడప జిల్లా పులివెందుల పట్టణంలో Good news Messengers ద్వారా స్థానిక స్టేడియం గ్రౌండ్స్‌లో శుభసందేశ. స్వస్థత. ఉజ్జీవ మహసభలను దేవుడు మహాద్భుత రీతిలో జరిగించి తన ఘనమైన నామమునకు మహిమను కలుగ జేసుకున్నారు.

స్థానిక C.S.I.సంఘ ఆధ్వర్యంలో ఈ సభలకు Convenorగా ఎంతో సచ్చరితుడు, యదార్ధవాది. నీతిమంతునిగా పేరొందిన ప్రజాసేవకుడు, మాజీ M.L.A.డా.Y.S.పురుషోత్తమ రెడ్డిగారు Convenor గా వ్యవహరించి స్థానిక నాయకులు,C.S.I.సంఘకాపరి రెవ.ఐజక్ మరియు సంఘ పెద్దలు, రెవ.సామ్యూల్ జాన్, రెవ.థియోఫిలస్, డా.Y.S.R. బంధుమిత్రులు మొదలైన వారి సహకారంతో ఈ మహసభలను అత్యద్భుతంగా నిర్వహించారు, శ్రీ Y.S.జగన్‌గారి సతీమణి శ్రీమతి భారతిగారు ఫోన్ ద్వారా శుభాకాంక్షలనందించారు.

A.L.S. డైరెక్టర్ మరియు Good news messengers సభల Co-ordinator గారైన శ్రీ షాలిగారు రెండుసార్లు పులివెందుల పట్టణాన్ని సందర్శించి స్థానిక పెద్దలను సంప్రదించి మహసభలకు పటిష్టమైన ఏర్పాట్లను జరిగించారు. Good news messengers మహసభల Campaign manager శ్రీ నరేష్ గారి ఆధ్వర్యంలో గుంటూర్ నుండి వెళ్లిన బృందం చుట్టుపట్ల గల కదిరి, ముద్దనూర్, ప్రొద్దుటూర్, ఎర్రగుంట్ల, జమ్మలమడుగు మొదలైన పట్టణాలు, పల్లెలన్నిటిలో విస్తారమైన పబ్లిసిటీని నిర్వహించి కరపత్రాలను పంచారు.T.V. లో కూడా సభలను గూర్చి విస్తారమైన ప్రచారం జరిగింది. అన్నిటిని మించి Guntur ఎల్షద్దాయ్ సంఘంలో. House of hope అనాధశరణాలయంలోని బిడ్డలు సహితం ఉపవాసముండి అకుంఠిత దీక్షతో ప్రార్ధనలు చేశారు.ఫలితంగా ఏ వాహన సదుపాయాలు కలిగించకుండానే విస్తారమైన ప్రజలు మొదటిరోజే తమంతట తాము సభకు విచ్చేశారు, అన్ని కులమతాలు, వివిధ సంఘాలవారు సభలకు వచ్చి దైవాశీస్సులు పొందారు. కదిరి నుండి కొందరు ముస్లిం సోదరులు కీ॥శే॥వలీసాహెబ్, (మున్సిపల్ ఛైర్మన్) కుమారుడు శ్రీ రెహమాన్ గారి ఆధ్వర్యంలో దైవజనులు శాంతవర్ధన్‌గారిని కలిసి కదిరి పట్టణంలో కూడా యిలాంటి సభలను ఏర్పాట్లు చేయాలని కోరారు. అనంతపురం నుండి వచ్చిన మాజీ తాసిల్దార్ శ్రీ జాన్ సుందరంగారు యిటువంటి మహసభలను అనంతపురంలో కూడా జరిగించాలని పదే పదే కోరారు. కడప నుండి వచ్చిన శ్రీ పుల్లన్న గారు కడపలో వచ్చే వేసవిలో ఈ సభలు జరిగించాలని కోరారు. వీరందరి నిమిత్తం శాంతవర్ధన్‌గారు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు,పరిశుద్ధాత్మ దేవుడు శాంతవర్ధన్ గారిని విస్తారంగా అభిషేకించి బలంగా తన హస్తాలలో వాడుకున్నారు. వారి నోట నుండి వెలువడే దైవ సందేశాలను వినడానికి చాలా దూర ప్రాంతాల నుండి అశేష ప్రజానీకం తరలి వచ్చి గంటల తరబడి వారిచే దివ్య సందేశాలను ఆలకించి తన్మయులై ఉజ్జీవింప బడ్డారు.

## తొలి అద్భుతం

సభలకు ముందువారం వర్షాలు కురవడం ప్రారంభమైంది. శాంతవర్ధన్‌గారు సెప్టెంబర్ 30 పులివెందులలో అడుగుపెట్టినప్పుడు కూడా చినుకులు పడ్తున్నాయ్. శాంతవర్ధన్ కారుదిగి వర్షాన్ని బంధిస్తూ సభలకు వర్షంవలన ఎటువంటి అంతరాయం కలగకూడదని ప్రార్ధించి వరుణుని హెచ్చరించారు. దాంతో సభలు జరిగిన 3 రోజులు వరుణుడు పులివెందుల పట్టణాన్ని దర్శించడానికి ఎంతమాత్రం సాహసించలేక పోయాడు.ఈ సభలలో అనేకులు శాంతవర్ధన్‌గారు స్టేజిమీద నుండి ప్రార్ధిస్తుండగనే స్వస్థపరచ బడ్డారు, వేలాది మంది తమ హృదయాలను ప్రభువుకు సమర్పించి రక్షింపబడ్డారు. అనేకులు సాతాను శక్తుల నుండి విడుదలు పొందారు. మ్యూజిక్ డైరెక్టర్ డా॥జేకె గారి ఆధ్వర్యంలో అద్భుతమైన సంగీత విభావరి జరిగింది. Guntur నుండి వెళ్లిన ప్రత్యేక గాన బృందంలోని శ్రీ శ్యాం కృపాకర్, శ్రీమతి వినోలియా హరిబాబు తదితరులు సుమధుర క్రైస్తవ గీతాలనాలపించి వచ్చిన ప్రజలను ఆత్మ పరవశతతో నింపి దైవవాక్యాన్ని వినడానికి వారి

హృదయాలను సిద్ధపరచారు. స్థానిక C.S.I. క్వయర్ వారు కీ॥శే॥డా. Y.S.రాజశేఖర్ రెడ్డిగారి మేనత్త శ్రీమతి కమలమ్మ గారి ఆధ్వర్యంలో ఆధ్యాత్మక గీతాలను వినసొంపైన రీతిలో పాడి ప్రజలనానందింప చేశారు.

Guntur నుండి వెళ్లిన 20 మంది సౌవార్తిక బృందానికి డా.పురుషోత్తం రెడ్డిగారు, శ్రీ వివేకానంద రెడ్డిగారు కీ॥శే॥ Y.S.R.గారి సోదరులు శ్రీ మనోహర్ రెడ్డిగారు శ్రీ ప్రకాశ్ రెడ్డి గారు,వియ్యంకులు డా.గంగి రెడ్డిగారు, రెవ.ఐజక్ గారు తదితరులు అద్భుతమైన ఆతిధ్యాన్ని అందించి ఏలోటు లేకుండా చేశారు. సభలలో స్థానిక R.C.M. కాలేజి అధినేత, స్థానిక M.L.C. శ్రీ వివేకానంద రెడ్డిగారు మాజీ M.L.A.పురుషోత్తం రెడ్డిగారు, యితర పాస్టర్లు ముద్దనూర్ ధర్మల్ విద్యుత్ కేంద్రం ఛీఫ్ ఇంజనీర్ శ్రీ రాజా సాంసన్‌గారు పాల్గొని శుభాకాంక్షలందించారు, సభల కన్వీనర్ డా.పురుషోత్తం రెడ్డిగారిని, M.L.C.శ్రీవివేకానంద రెడ్డిగారిని, ధర్మల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ రాజాసాంసన్ గారిని దైవజనులు శాంతవర్ధన్ గారి కుమారులు శ్రీ షాలేం విక్రాంత్ వర్ధన్(షాలి), డా.జేకబ్ జయంత్ వర్ధన్ (జేకి) గారు Good news Messngers తరుపున సన్మానించారు. Guntur లోని షెర్లీ జ్ఞాపకార్థ House of Hope అనాధశరణాలయంలోని బిడ్డలు (Kids of christ) ప్రతిరోజు డా.శాంతవర్ధన్ గారు రచించిన ఆధ్యాత్మిక గీతాలకు అనువుగా నాట్యంచేసి ప్రజల హృదయాలను రంజింప చేశారు.

# మహాద్భుత బహిరంగ సాక్షాలు

## 1.(పోయిన నగల పెట్టె దొరికింది)

ముద్దునూర్ ధర్మల్ ప్రాజెక్ట్ ఛీఫ్ ఇంజనీర్ శ్రీ రాజా సాంసన్‌గారు మాట్లాడుతూ కొంత కాలం క్రితం తమ నగలన్ని వొక పెట్టెలో భద్రంగా పెట్టి క్రిస్మస్ సంధర్భంలో తమ అత్తగారి గృహాన్ని కుటుంబ సమేతంగా దర్శించే సమయంలో ఆ నగల పెట్టెను రిక్షాలోనే మరచిపోయి దిగిపోయామని, రిక్షా అబ్బాయి నగల పెట్టెతో వెళ్లిపోయాడని, ఈ విషయం ఎంతో దిగులు పడి డా.శాంతవర్ధన్ గారి వద్దకు వెళ్లి చెప్పగా వారు ప్రార్థించి ఓదార్చి తప్పక మీనగలన్ని మీకు దొరుకుతాయ్. చింతించకండి, దేవుడు మీకు Double blessing యిస్తాడని చెప్పారని అదే రీతిగా 2నెలల తర్వాత పోలీసులు యింకొక పట్టణంలో వేరే ఏదో హత్యకేసును గూర్చి విచారణ చేస్తుండగా తమ నగల పెట్టె చెక్కు చెదరకుండా నగలన్నిటితో సహా దొరికిందని, పోలీసులు ఎంతో నమ్మకంగా బంగారు వస్తువులన్నిటిని తమకు అందచేశారని దైవజనులు శాంతవర్ధన్ గారు చెప్పిన మాట తప్పకుండా నెరవేరిందని యిది తమ జీవితంలో జరిగిన మహాద్భుతమని సాక్ష్యమిచ్చారు.

## 2.(గవర్నమెంట్ మెడికల్ ఆఫీసర్ నయ్యాను)

శ్రీమతి డా.శోభా సాంసన్ గారు మాట్లాడుతూ డా.శాంతవర్ధన్ గారి ప్రార్థనల వలన తమ కుటుంబం, తండ్రి గారి కుటుంబం, సోదరి, సోదరులం ఎన్నో మేళ్లను పొందామన్నారు. నగలు పోగొట్టుకొని పోయిన సంధర్భంలో శాంతవర్ధన్ గారు ప్రార్థించి దేవుడు మీకు Double blessing యిస్తాడంటే ఏమో అనుకున్నానని కానీ వారి ప్రార్థన,ప్రవచన ఆశీర్వాద ఫలితంగా అప్పుడు చిన్న Clinic కలిగి వుండిన తాను యిప్పుడు Government Medical officer గా ఆశీర్వదింప బడ్డానని సాక్ష్యమిచ్చారు.

## 3.దైవజనుని వాక్కు ఫలితంగా పుత్రోదయం

రెవ.షీబా జయకుమార్ సాక్ష్యమిస్తూ తాను తన భర్త C.S.I.సంఘం జమ్మల మడుగులో పాస్టర్లమని,తన తాతగారు కీ॥శే॥మూర్తోటి డా.సామ్యేలయ్య గారు ఆళ్లగడ్డ నియోజకవర్గ M.L.A.గా 16సంవత్సరాలు ప్రజాసేవ చేసి ప్రభువు నందు నిద్రించారని చెప్పారు. దైవజనులు శాంతవర్ధన్ గారు ఎంతో గొప్ప దైవాభిషేకం గల ప్రవక్త అని, తాను వారిని తనకు పుట్టిన కూతురును తీసుకొని వెళ్లి దర్శించి నప్పుడు తననుచూచి వారు రా !రా ! షీబా! నీకు కుతురు పుట్టింది గదా? ఈ సారి మగబిడ్డను దయచేస్తున్నాడులే ప్రభువు అని నవ్వుతూ పలికారని అలాగే తదుపరి తనకు కుమారుడు జన్మించాడని సాక్ష్యమిచ్చారు. జమ్మల మడుగులో శాంతవర్ధన్ గారు సభలను జరిగించాలని కోరారు. దైవజనులు ఎన్నో దేశాలను, నగరాలను, పల్లెలు పట్టణాలను దర్శించి విరివిగా ప్రభుని సువార్త ప్రకటించారని, వీరైతే చంద్రమండలంలో కూడా సువార్త ప్రకటించగల తృష్ణ, సత్తగలవారు శాంతవర్ధన్ గారని ప్రశంసించారు.

## 4.తిరిగి అబుదాబి ప్రయాణం-కూతురుకు వివాహ దీవెన

బెంగ్లూర్ నుండి వచ్చిన శాంతవర్ధన్ గారి బాల్య స్నేహితులు శ్రీ ప్రభాకర్ దంపతులు సాక్ష్యమిస్తూ తాను అనేక సంవత్సరాలు అబుదాబిలో ఇంజనీర్‌గా పనిచేసి అకస్మాత్తుగా ఉద్యోగం మానుకొని India కు రావడం జరిగిందని ఆ సంధర్భంగా

✓ యధాలాపంగా శాంతవర్ధన్ గారికి ఫోన్ చేయగా ఆయన ప్రార్థించి No, No! నీవు తిరిగి అబుదాబి వెళ్లావ్ Dont worry అని ప్రవచనాత్మకంగా చెప్పారని అలాగే తనను తిరిగి అబుదాబికి పిలిచి ఉద్యోగమివ్వగా అక్కడ మరొక 11 సంవత్సరాలు ఉద్యోగం చేసి ఆశీర్వదింపబడి ఇండియాకు తిరిగి వచ్చానని చెప్పారు. ఆ సంధర్భంగా వారు చక్కని ఆంగ్ల గీతాన్ని పాడి వినిపించి ప్రజల హృదయాలను కదిలించారు. వారి సతీమణి సాక్ష్యమిస్తూ తమ కుమార్తె వివాహవిషయం ప్రార్ధించమని శాంతవర్ధన్ గారికి ఫోన్ చేశామని వారు ప్రార్ధించి ఫలాన నెలలోగా మీ కుమార్తె వివాహం జరుగుతుందని చెప్పారని అలాగే జరిగిందని సంతోషంగా తమ కూతురును, అల్లున్ని చూపుతూ సాక్ష్యమిచ్చారు.

## 5.పుట్టు గ్రుడ్డివాని కళ్లు తెరవబడ్డాయ్

ప్రొద్దుటూర్ నుండి వచ్చిన రెవ.దేవదాస్ గారు సాక్ష్యమిస్తూ చాలా సంవత్సరాల క్రితం తాను కర్ణాటకలోని డాండేలిలో మరియు గోవా వద్ద వొక ప్రాంతంలో శాంతవర్ధన్ గారి సభలను ఏర్పాటు చేశానని, ఆ ప్రాంత ప్రజలకు అప్పట్లో సువార్తగాని, యేసునామంలో అద్భుతాలు కానీ జరగడం కానీ బొత్తిగా తెలియవని శాంతవర్ధన్ గారు దైవసందేశమిచ్చి స్టేజి పై నుండే స్వస్థతా ప్రార్ధనలు చేస్తుండగా వొక దేవత బొమ్మను నెత్తి మీద వూరేగించుకుంటూ వస్తున్న వొక స్త్రీ కడుపులో వుబ్బుగా వున్నచోట తన చేతిని వుంచుకొనగా కడుపులోని ఆ గడ్డ తక్షణం మటుమాయం కావడంతో నెత్తిమీద బొమ్మను క్రింద పడవేసి పరుగు పరుగున స్టేజి వద్దకు వచ్చి సాక్ష్యమిచ్చిందని చెప్పారు.

అలాగే సభకు వచ్చిన వొక పుట్టుగ్రుడ్డి వాడైన యువకుడు శాంతవర్ధన్ గారి ప్రార్ధనలో ఏకీభవించి కళ్లమీద చేతులుంచుకోగానే కళ్లనుండి పొరలువంటివి రాలి అతనికి చూపురాగానే అతడు అత్యానంద భరితుడై గంతులు వేశాడని అతని తలిదండ్రులు, ఇరుగు పొరుగు వారు వచ్చి అతడు పుట్టుకతో గ్రుడ్డివాడు, యిప్పుడతనికి చూపు వచ్చిందని సాక్ష్యమిచ్చారని చెప్పారు.

అర్ధరాత్రి వేళ క్రీస్తు విరోధులు కొందరు శాంతవర్ధన్ గారిపై దాడి చేసి అటులాడ్జిలోని వారి వస్తుసామగ్రిని ధ్వంసం చేసి శాంతవర్ధన్ గారి మీదికి తన్నడానికి కాలుఎత్తగా వారు వారిని క్షమించి వారు చేసిన హింసను, అవమానాన్ని భరించి యితరులను కూడా మౌనంగా వుండాలని కోరారని తర్వాత కొన్ని రోజులకే వారిమీద దాడి చేసిన గుంపుకు నాయకత్వం వహించిన ముగ్గురు నాయకులు ప్రయాణిస్తున్న కారు చెట్టుకు గ్రుద్దుకొని ముగ్గురు భయంకరమైన రీతిలో ప్రాణాలు కొల్పోయారని. వారి భార్యలు ఆశాపం తమపై తమ పిల్లలపైకి రాకుండా వుండునట్లు ప్రార్ధించాలని తనతో శాంతవర్ధన్ గారికిచెప్పి పంపించి వేడుకున్నారని వారు వివరించారు.

గుంటూర్‌లోని ఎల్షద్దాయ్ సంఘసభ్యులు యితర అద్భుతఘడియ కుటుంబ సభ్యులు ప్రార్ధనా సహకారాలను అందించారు. ఇలా వేలాది మందికి బహుదీవెనకరంగా దేవునికి మహిమకరంగా జరిగిన పులివెందుల మహా సభలను బట్టి యేసు నాధునికే సమస్త, ఘనత, మహిమ ప్రభావములను చెల్లిస్తున్నామని గుంటూరు ఎల్షదాయ్ సంఘంలో శాంతవర్ధన్ దంపతులు వినమ్రతతో పలికారు. తిరుగు ప్రయాణంలో శాంతవర్ధన్ గారు కడప నగరంలో వొక రోజు ఆగి అనేక మంది అద్భుతఘడియ T.V.కార్యక్రమ కుటుంబ సభ్యులకు వ్యక్తిగతంగా ప్రార్ధించారు. వారిలో RTC శ్రీ జయానందం గారి కుటుంబం, శ్రీ C.H.బాబన్న, S.B.I.ఆఫీసర్ శ్రీప్రసన్న దంపతులు, శ్రీమతి కెజియా, తాడిపత్రి నుండి వచ్చిన శ్రీమతి బేబిరాణి కుటుంబం యింకా తదితరులున్నారు, 90 సంవత్సరాలు పైబడిన శ్రీమతి శిరోమణి నీలమ్మగారు దైవజనుని దీవించి ప్రార్ధించారు

– ఈశ్వర్ (మా విలేఖరి)

## ముఖ్యగమనిక

Guntur కన్నావారి తోట 4వలైన్లో ఎల్షద్దాయ్ చర్చిలో క్రింది సమయాల్లో వచ్చి రోగులు, వివిధ అక్కరలలో వున్న వారు వచ్చి శాంతవర్ధన్ గారితో యితర ప్రార్ధనా యోధులతో ప్రార్ధనలు చేయించుకొన వచ్చును.

**సమయాలు**

ప్రతి ఆదివారం ఉదయం 11గం॥లనుండి మధ్యాహ్నం 2గం॥ల వరకు

ప్రతి నెల రెండవ శనివారం రాత్రి 10గం॥లనుండి

తెల్లవారు ఝాము 5గం॥ల వరకు

**విజయవాడ గాంధీ నగర్‌లోని** Press club లో

ప్రతి 3వ శనివారం సాయంత్రం 6గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు

# పాఠకుల ఉత్తరాలు అభిప్రాయ వేదిక (సత్య సాక్ష్యాలు)

శాంతవర్ధన్ గారు మీ అద్భుత ఘడియT.V.కార్యక్రమాలను నేను అమెరికాలో వుంటూ Online లో వీక్షిస్తున్నాను. అవి నిజంగా మహాద్భుతమైన దైవసందేశాలే. అలాగే Online లో మీ పత్రికను కూడా మీరు పంపుతున్నందుకు మీకెంతో వందనాలు. నేను అఖస్మాత్తుగా వుద్యోగం కోల్పోయి భార్యను, బిడ్డను, ఇండియాకు పంపివేసి, నిరాశ నిసృహల్లో మీకు ఫోన్ చేసి ప్రార్ధన చేయించుకోగా మీరు ప్రార్ధించి నీవు అమెరికా వదిలి ఇండియాకు రానవసరం లేదు. దేవుడు నీకు అమెరికాలోనే నీకొక ఉద్యోగం అనుగ్రహిస్తాడు అని చెప్పారు. అదే విధంగా దేవుడు నాకు ఉద్యోగం అనుగ్రహించాడు. ప్రార్ధించిన మీకు వందనాలు. దేవునికి కోటానుకోట్ల స్తోత్రములు.నా భార్య తరుపు వారు ఇంకా ప్రభుని నమ్మకోలేదు. వారి నిమిత్తం ప్రార్ధించవలెను. –శ్రీ.శ్రీనివాస్ చౌదరి, న్యుజెర్సి,అమెరికా.

Dear Santha vardhan గారు

మీ ప్రార్ధనను బట్టి స్వదేశానికి దూరంగా ఈ ఎడారి ప్రాంతంలో జీవిస్తున్న మమ్మును దేవుడు సుఖశాంతులతో కాపాడుతున్నాడు. మాకు ఏ అస్వస్థత, అసౌకర్యం కల్గినా మీకు ఫోన్ చేస్తున్నాం. మీరు ప్రార్ధించిన వెంటనే మాకు స్వస్థత, దీవెనలు కల్గుతున్నాయి. ప్రతి నెల మీకు కానుకలు పంపాలని తలస్తున్నాం. ప్రార్ధించండి.

–శ్రీ జయరాజు, శ్రీమతి బేబిరాణి, సౌదిఅరేబియా

నేను ఇండియానుండి యిక్కడికి వచ్చి ఉద్యోగం చేస్తున్న ముస్లీంను అయినా అఖస్మాత్తుగా నేను మీ దైవసందేశాలను శుభవార్త ఛానెల్లో యిక్కడ చూసి ఎంతగానో ఆనందించినాను. నేనిక్కడికి వచ్చి 7 సం॥రాలైనా యింకా స్థిరపడలేదు.మీరు ప్రార్ధిస్తే నా జీవితం బాగుపడుతుందని నాకు నమ్మిక వుంది.దయవుంచి నాకొరకు ప్రార్ధించండి.మీరు అందరికొసం ప్రార్ధిస్తున్నారు. అన్నివర్గాల ప్రజలు మీ వద్ద మేలు పొంది సాక్ష్యాలివ్వడం బహు ఆశ్చర్యకరం. మీరు 10 కాలాల పాటు చల్లగా వుండాలని దేవుని వేడుకుంటున్నాను. – శ్రీ.అన్వర్ బాషా. రియజ్. సౌదిఅరేబియా

అయ్యగారు! ప్రతి బుధవారం ఉదయం శుభవార్త T.V.Channel లో యిక్కడ కువైట్లో మీ అద్భుతఘడియ కార్యక్రమాలు చూసి మేము ఎంతగానో మేలు పొందుతున్నాం. మీకు ఫోన్ చేసి మా అక్కరలు తెలియచేసినప్పుడు మీరు ప్రార్ధించారు. అని నెరవేరాయి. అందుకనే కానుకలు పంపుతున్నాం దయచేసి స్వీకరించండి.

–శ్రీమతి.విజయలక్ష్మి, కువైట్

శాంతవర్ధన్ అయ్యగారూ! నేను సింగపూర్లో వుంటున్నాను. నాభార్య పిల్లలు అనంతపురం జిల్లా కదిరి పట్టణంలో నావశిస్తున్నారు.మీరు మలేషియకు వచ్చినప్పుడు సింగపూర్కు వస్తారని ఎంతగానో ఆశించాను. కానీ మీరు ఇండియా వెళ్ళిపోయారు. మీరాక కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నాను. పులివెందులలో దేవుడు మీ ద్వారా గొప్ప సభలు జరిపించాడని విని ఎంతగానో సంతోషిస్తున్నాను. –శ్రీ K.R.రెడ్డి, సింగపూర్

## హాస్యవల్లరి

రెండు, మూడువారాలుగా ఆదివారం ఆరాధనకు రాని తన సంఘసభ్యులొకరి గృహాన్ని పాస్టర్ పౌలోస్ గారు ముందుగా చెప్పా పెట్టకుండగనే సతీసమేతంగా వొక సాయంత్రం దర్శించారు. వీక్లీ సీరియల్ను T.V. లో దీక్షగాచూస్తున్న ఇంటిల్లిపాది అద్దిరి పడ్డారు. అఖస్మాత్తుగా పాస్టర్ రాకతో T.V. కట్టేయాల్సొచ్చి నందుకు మనసులోనే ఎంతో దు:ఖపడ్తూ పాస్టర్ను తిట్టుకుంటూ రుసరుసలాడ్తూనే వచ్చి ముఖం మీద నవ్వు పులుముకొని ఇంట్లోని వారందరూ వచ్చి పాస్టర్ ముందు కుర్చున్నారు, ఎందుకు మూడువారాల నుండి చర్చికి రావడం లేదన్న పాస్టర్ ప్రశ్నకు ఏవో కుంటి సాకులు చెప్పి తప్పించుకున్నారు, పోన్లే ప్రార్ధన చేసుకుందాం, మీ బైబిల్ తెచ్చుకొని మీరు కూర్చొండి అని పాస్టర్ అనగానే బైబిల్ తేవడానికి వెళ్లిన కుటుంబ యజమానురాలు అరగంటైంతర్వాత బైబిల్పైని బూజుదులుపుతూ వచ్చి ఆట్టలూడిన పాతబైబిల్ తెరవగానే ఆమెముఖం వెలిగిపోయింది."పాస్టర్ గారు! మీ రాక మాకెంతో సంతోషాన్ని కలిగిస్తోంది, రేషన్ కార్డు కోసం నెల రోజుల నుండి వెతికి ఛస్తున్నా. చివరికదిప్పుడు బైబిల్లో దొరికింది. మీరు రాకుంటే అది దొరికేదేకాదు" అని చప్పట్లు కొడ్తూ తన సంతోషాన్ని సకుటుంబ సమేతంగా వెల్లడించింది. పాస్టర్ గారు నివ్వెరపోయారు సతీసమేతంగా.

## సత్యసాక్ష్యాలు

**దైవజనులు శాంతవర్ధన్‌గారు ప్రార్థించినప్పుడు యేసుప్రభువు తమకు చేసిన అద్భుతాలను గూర్చి ప్రజలిచ్చిన బహిరంగ సాక్ష్యాలు**

**"......మీ దేవుడైన యెహోవాను నమ్ముకొనుడి. అప్పుడు మీరు స్థిరపరచబడుదురు. ఆయన ప్రవక్తలను నమ్ముకొనుడి. అప్పుడు మీరు కృతార్థులగుదురు"-2 దిన 20;20**

### 1.ప్రార్ధనా తైలం ద్వారా అద్భుత స్వస్థత

నేను ఎంతో కాలంగా శాంతవర్ధన్ గారునడిపే ఆల్ నైట్ ప్రేయర్‌కు వస్తున్నాను. దేవుడు నా పట్ల,నా కుటుంబం పట్ల ఎన్నో మేలులు చేశాడు.మొన్న ఒకరోజు మా కోడలికి అకస్మాత్తుగా కడుపులో భయంకరమైన నొప్పి వచ్చింది. ఎంతో బాధ పడుతుండగా నేనుశాంతవర్ధన్ గారి వద్ద తీసికొచ్చి ప్రార్ధన తైలం యిచ్చి కడుపులోవేసికోమ్మ,కడుపు మీద కూడా వ్రాసుకో అన్నాను. వెంటనే నెమ్మది కలిగింది. కానీ ఆస్పత్రికి వెళ్లాము. డాక్టర్ గారు పరీక్షలుచేసి పేగు పూసింది ఆపరేషన్ అవసరమన్నారు. మందులువ్రాసి వారం తర్వాత రమ్మన్నారు. మా కోడలు ప్రార్ధనానూనెను వ్రాసుకొంటూ వారం తర్వాత చెకప్‌కి వెళ్తే డాక్టర్స్ పరీక్షించి ఆపరేషన్ అవసరం లేదు అన్నారు. అయ్యగారు ప్రార్ధించిన ప్రార్ధనా తైలం ద్వారానా కోడలికి గొప్ప అద్భుతం జరిగింది. దేవునికే మహిమ కల్గును గాక! -శ్రీమతి. మరియమ్మ, భీమవరం.

### 2.అద్భుత స్వస్థత-నిరుపేదరికంలో22 లక్షల రూ॥ల ఋణం దొరికింది

మా నాన్న గారు పక్షవాతంతోమంచం పట్టారు. నేను వెంటనేశాంతవర్ధన్ అంకుల్ గారికి phone చేయగా వారు ప్రార్ధించి దేవుడు స్వస్థపరుస్తున్నాడు మి నాన్నను అని చెప్పారు. అలాగే మానాన్న గారిని ప్రభువు స్వస్థపరచాడు, కానీ మేముభయంకరమైన పేదరికంలో ఆర్ధిక దుస్థితిలోబాధపడ్తుండగా శాంతవర్ధన్ అయ్యగారు ప్రార్ధించి దేవుడు మీకు ఐశ్వర్యం యివ్వబోతున్నాడు దేవుడు మీకు మేలు చేస్తాడు ఏ మాత్రం దిగులుపడొద్దు అన్నారు. అలా ప్రార్ధించిన తర్వాత మాకు ఒక ఎకరం పొలం మాత్రం దేనికి పనికిరాకుండా వుండింది.అందులో కోళ్లఫారం పెట్టాలనుకొని అయ్యగారితో ప్రార్ధన చేయించుకోగా అద్భుతంగా 22 లక్షల రూపాయల అప్పు బ్యాంక్ లోన్ sanction చేసింది. దానిపై 7 లక్షల సబ్సిడి కూడా యిచ్చారు. దేవునికే మహిమ. మా కోసం ప్రార్ధించిన గొప్ప దైవజనులు శాంతవర్ధన్ అయ్యగార్కి నా హృదయ పూర్వక వందనాలు. -సురేష్, గుంటూరు.

### 3.ప్రాణాపాయం నుండి విడుదల

నేను 10 సం॥ల క్రితం బాప్తీస్మం తీసుకున్నాను. మా మనమరాలికి మొహం అంతా వాసిపోగా నా కూతురు,అల్లుడు, అందరూ ఈ అమ్మాయికి అంత్రం వేయించమన్నారు ఏంచేయాలో అర్ధం కాక, Doctor వద్దకు పిల్లను తీసుకెళ్లాను. రక్త పరీక్షలు చేయాలన్నారు. రక్త పరీక్ష వచ్చేంత వరకు నేను ఒకటే ప్రార్ధన 'అయ్యా! యేసయ్యా! నా మనుమరాలికి ఏమి కాకూడదు' అలాగైతే నేను శాంతవర్ధన్ అయ్యగారి వద్దకు వెళ్ళి church లో బహిరంగ సాక్ష్యం చెప్తానని అనుకున్నాను. రక్త పరీక్ష జరిగించి Reports తెచ్చారు. Doctors చూసి ఏమిలేదమ్మ రక్తం తక్కువగా వున్నందున మొహం వాసింది అంతే ఏమిలేదు అని మాత్రలు వ్రాసి యిచ్చారు.మరలా ఒక రోజునాకు మజ్జిగన్నం తింటుంటే పొరపోయి మెడవాలిపోయి పై ప్రాణం పైనే పోతుండగా, మా అమ్మాయి శాంతవర్ధన్ అయ్యగార్కి ఫోన్ చేసింది. అయ్యగారు ప్రార్ధించి ఏమి కాదమ్మా ధైర్యంగా వుండండి అన్నారు. కొంచెం మంచి నీళ్లు త్రాగించగా ప్రాణం తిరిగి వచ్చింది. ఇప్పుడు ఆరోగ్యంగా వున్నాను. ప్రార్ధించిన అయ్యగార్కి నా వందనాలు. దేవునికే మహిమ. -కోటమ్మ, కొత్తపాలెం.

### 4. కేన్సర్ నుండి విడుదల

35 సం॥రాలైంది మేము దేవున్ని తెలుసుకొని. నాకు ఈ మధ్య గడ్డ వచ్చింది. డాక్టర్స్ కేన్సర్ గడ్డ అన్నారు. మా అమ్మాయి శాంతవర్ధన్ గారికి ఫోన్ చేసి ప్రార్ధన చేయించింది. తర్వాత డాక్టర్స్ తిరిగి పరీక్షించి ఆ గడ్డ కేన్సర్ కాదు భయం లేదు అన్నారు. దేవునికే వందనాలు. ప్రార్ధించిన అయ్యగార్కి వందనాలు. -రాజేశ్వరి, కన్నాపురం.

## 5. అద్భుత రీతిగా ఇంజనీరింగ్‌లో సీట్

నాకు యంసెట్ ర్యాంక్ చాలా పెద్దది వచ్చింది. అసలు నాకు ఇజంనీరింగ్‌లో సీటు వచ్చిద్దో రాదోఅని సందిగ్ధంలో శాంతవర్ధన్ అంకుల్ గారిచే ప్రార్ధన చేయించుకున్నాను. అంకుల్ ప్రార్ధించి నీకేమి కాదు నీవు దేవుని బిడ్డవు కాబట్టి దేవుడునీకు మంచి సీటు ఇస్తాడులే అన్నారు. వారి వాక్కు ఫలితంగా నాకు మాత్రంనా ఫ్రెండ్స్ అందరికంటే నాకు మంచి సీటు రావాలని అయ్యగారు ప్రార్ధించి చెప్పిన రీతిగానే దేవుడు నాకు మంచి సీటును యిచ్చాడు. ప్రార్ధించిన అంకుల్ గార్కి నా వందనములు. దేవునికే మహిమ కలుగు గాక! -ఉమాంజలి, గుంటూరు.

## 6. పరలోక వైద్యుడు యేసు ప్రభువుకు అసాధ్యమైంది ఏదిలేదు

మా చిన్నత్త కూతురు మున్నికి వివాహమై ఒకటిన్నర సం॥ దాటుతుంది. First 2 timesగర్భం వచ్చి అబార్షన్ అయ్యింది. తర్వాత మరలా గర్భం వచ్చింది. 4వ నెలలో ఎక్కువ బ్లీడింగ్ అవుతోంది. నేను అంకుల్‌కి ఫోన్ చేస్తే ఏమీ కాదు నీవు హస్పటల్‌కి తీసుకెళ్ళు అన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అసలు రక్తస్రావం ఆగలేదు. డాక్టర్స్ 10గంటల వరకు చూడలేదు. నాకు చాలా భయంగా వుండి మరలా నేను అంకుల్‌కి ఫోన్ చేసి అంకుల్ డాక్టర్స్ ఇంకా చూడలేదు మున్నికి బ్లీడింగ్ తగ్గలేదు స్కాన్ తీయాలంటున్నారు ముందు రెండు సార్లు అబార్షన్ అయ్యిందిచాలా భయంగా వుంది అన్నాను. అంకుల్ మరల ప్రార్ధన చేసి ఏ మాత్రం భయపడకు స్కాన్ రిపోర్ట్ కూడా నార్మల్‌గా వస్తుంది. ఏమి కాదు డాక్టర్ గారిని కలవండి అని ధైర్యం చెప్పారు. 10 గంటలకి డాక్టర్ లోపలికి పిలిచి స్కాన్ రిపోర్ట్ చూసి ఏమీ లేదమ్మా అంతా నార్మల్‌గా వుంది ఎక్కువ strain అవుట వలన బ్లీడింగ్ అయ్యింది.ఏం ఫర్వాలేదు అన్నారు. వెంటనే అంకుల్‌కి ఫోన్ చేసి అంకుల్ ఏం లేదన్నారు, చాలా సంతోషంగా వుంది. ఇదంతా మీ ప్రార్ధనల వల్లనే మీకు, మీ ప్రార్ధనలకు వెలలేని వందనాలు. దేవునికే మహిమ. అని చెప్పాను. -శ్రీమతి.నూరి గ్రేస్, విజయవాడ.

## 7. Double Blessing -- కవల పిల్లలు.

మేము అన్యులం. మేము వివాహం చేసుకొని క్రొత్తగాAll Night Prayer కు వచ్చినప్పుడు శాంతవర్ధన్ అయ్యగారు ప్రార్ధించిదేవుడు మీకు దేవుడు Double Blessing యిస్తున్నారు అన్నారు. దేవుడు మాకు ఇద్దరు కుమారులనిస్తున్నారని ముందే వారు చెప్పారు. ప్రార్ధించిన తర్వాత మేము మావూరికి వెళ్ళి పోయాము. దేవుడు నా భార్య గర్భాన్ని తెరచాడు. 9 వ నెలలో బాత్ రూంలో క్రింద పడిపోయింది. వెంటనే నేను శాంతవర్ధన్ అయ్యగార్కి ఫోన్ చేసి ప్రార్ధనచేయించు కున్నాను. ఏమికాదు నీ భార్యకు సుఖప్రసవం జరుగుతుంది. భయపడవద్దు అన్నారు వారు. ఆలాగే నా భార్యకు సుఖప్రసవం జరిగింది. అద్భుతమేమంటే అయ్యగారి నోటి మాట ప్రకారం దేవుడు మాకు ఇద్దరు కొడుకుల(కవల పిల్లలను) నిచ్చాడు. దేవునికే మహిమ. అయ్యగార్కి నా హృదయ పూర్వక వందనాలు.వారిద్దరికి అయ్యగారి వర్ధన్ అను పేరు వచ్చునట్లు ఇద్దరికి నామకరణం చేశాము. ఇందును బట్టి మేమంతా యేసు ప్రభుని నమ్ముకున్నాము.

-శ్రీ. రంగనాథ్, గుంతకల్.

మా ఇంట్లో ఎన్నో శోధనలు. ఎందుకంటే అందరూ విగ్రహారాధికులు,నేను మాత్రమే బాగా ప్రార్ధన చేసుకోనేదాన్ని. శాంతవర్ధన్ అయ్యగారి ప్రసంగాలు నన్ను బలపరచాయి. ప్రతి రోజు అంకుల్ గార్కి ఫోన్ చేసి ప్రార్ధన రచేయించుకొనేదాన్ని. శాంతవర్ధన్ అంకుల్ నన్ను ఎంతగానో బలపరచారు. అంకుల్ మాటలు నన్ను ఎంతగానో ధైర్యపరచాయి, ఆదరించాయి. తర్వాత అంకుల్ నోటి మాట ప్రకారం కవలలని Double Blessing దయచేశాడు. 7 వ నెలలో లో నా కడుపులో బిడ్డలిద్దరు అడ్డం తిరిగారని చెప్పారు. అంకుల్ ప్రెయర్ వల్ల అద్భుతంగా నాకు సుఖ ప్రసవం జరిగి కవలలు పుట్టారు. దేవునికే మహిమ. ఈ అద్భుతాన్ని బట్టి విగ్రహారాధికులైన మా ఇంటి వారు యిప్పుడిప్పుడు యేసు ప్రభుని మహిమ తెలుసు కుంటున్నారు. -శ్రీమతి. హిమబిందు,గుంతకల్.

## 8. ఆస్ట్రేలియా వీసా దొరికింది

ప్రతి రోజు శాంతవర్ధన్ గారికి ఫోన్‌చేసి నా మనమరాలు దివ్య ఆస్ట్రేలియా వీసా కొరకు ప్రార్ధన చేయించుకునేదాన్ని. తప్పక దేవుడనుగ్రహిస్తాడని వారు చేప్పిన రీతిగా యేసయ్య నామనమరాలికి ఆశ్చర్యకరంగా ఆస్ట్రేలియా వీసాను దయచేశాడు. -శ్రీమతి సరళ, హైదరాబాద్

## 9.తిరిగి వచ్చిన భర్త -దేవుడిచ్చిన ఆశ్రయ గృహం

మేము 9 నెలలుగా All Night Prayer కు వస్తున్నాము. నేను నెమ్ముతో ఎంతోభయంకరమైన అనారోగ్యముతో బాధ పడుతుండగా శాంతవర్ధన్‌గారి ప్రార్ధనవలన అద్భుతంగా విడుదల పొందాను. నా భర్త నన్ను విడిచి వెళ్లి ఒకటిన్నర సం॥ పూర్తవుతోంది. నాకు చిన్న పాప వుంది.ఆవిషయం కూడా అయ్యగార్కి చెప్పి ప్రార్ధన చేయించుకున్నాను. అద్భుతంగా నా భర్త తిరిగి వచ్చాడు. నేను మా అమ్మ గారి ఇంటి వద్దనే వుంటుండగా నా తమ్ముడు, మరదలు ఇంట్లో నుండి వెళ్లిపో అంటున్నారు. దేవుడు నాకు సొంత స్థలం యిచ్చాడు. సొంత యింటి కొరకు నేను అయ్యగార్ని అడగలేదు కానీ ప్రార్ధనా అవసరతలన్నీ పేపర్‌లో వ్రాసి అయ్యగారికి యిచ్చాను. అద్భుతంగా దేవుడు నాకు నేను వూహించిన దాని కంటే ఎక్కువగా 50 వేల రూ॥ల రేకుల ఇల్లు యిచ్చాడు. నేను చిన్న పూరి పాక అడిగాను. యిల్లు కట్టడానికి కూడా ఏమి డబ్బు లేదు. మా అమ్మ మరిది, మా బాబాయ్ ముందుకు వచ్చి నేనిస్తాను అన్నాడు.దేవునికే మహిమ. ప్రార్ధించిన అయ్యగార్కి వందనాలు.

-శ్రీమతి.భారతి,కార్మూర్.

## 10.మహాద్భుతం-మహాశ్చర్యకరం ప్రభువైన యేసునిజంగా ఆశ్చర్యకరుడే

నేను ఒక అన్యురాలిని. నా భర్త ఒక లోకస్థుడు. భయంకరమైనపాప జీవితం జీవిస్తూ అనేకసార్లు జైలు పాలై ఎయిడ్స్‌వాధ్యితో మరణించాడు. కానీ నేను శాంతవర్ధన్ గారి దగ్గరకు వచ్చి,నా భర్త ఆత్మ ఎట్లాగైనా రక్షింపబడాలని ప్రార్ధనలు చేయించేదాన్ని. ఫలితంగా నా భర్త చనిపోవడానికి ముందుగా కొన్ని రోజుల ముందుమారు మనసు పొంది, శాంతవర్ధన్ గారి ద్వారా బాప్మిస్తం పొంది ప్రభువు నందు నిద్రించాడు. నేను Teacher వుద్యోగం చేసుకుంటూనా బిడ్డలను పోషించుకుంటూ వస్తున్నాను. కొంత కాలమైన తర్వాత నా భర్తను ఎరిగిన కొందరుదుష్ట స్నేహితులు నా భర్త ఎయిడ్స్‌తో చనిపోయాడని, నేను కూడా వాధ్యిగ్రస్తురాలని నన్ను ఉద్యోగంలోవుంచితే బడిలోని పిల్లలందరికి ఎయిడ్స్ వ్యాధి సోకుతుందనిదుష్ప్రచారం చేశారు. దాని ఫలితంగా మా స్కూల్ యాజమాన్యం వారు బలవంతంగా నన్ను స్కూల్‌వ్యాన్ ఎక్కించి రక్త పరీక్షలు నిమిత్తం నన్ను తీసుకొని వెళ్తుండగా నేను ఎంతోనిస్సహాయ స్థితిలో శాంతవర్ధన్ గార్కి ఫోన్ చేసి మహా దు:ఖంతో ప్రభుని ఆశ్రయించి శాంతవర్ధన్ గారిని నాకోసం ప్రార్ధించమని కన్నీళ్ళతో ఆర్ధనాదాలు చేయగా వారు బహుగా స్పందించి, ఆత్మస్వరంతో నాలోఎటువంటి ఎయిడ్స్ వ్యాధి వుండకూడదని యేసునామంలో ప్రార్ధిస్తూ వ్యాధిని గద్దించారు. నీకేమి భయం లేదమ్మా! యేసయ్య నిన్ను స్వస్థపరుస్తున్నాడు. నమ్మి దేవుని మహిమను చూడు అని ధృఢంగా చెప్పి నన్నెంతగానో బలపర్చి ఓదార్చారు. వారు శక్తి గలిగిన ప్రవక్త మరియు దైవజనులు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుడైన నా భర్తతో తెలిసికూడా మామూలుగానే కాపురం చేయాల్సివచ్చింది. కానీ పలు రక్త పరీక్షలు జరిపిన అనంతరం నాకెటువంటి కానీ ఎయిడ్స్ వ్యాధి గానీ యితర వ్యాధులు కానీ లేవని తేల్చివేయబడింది. ఈరీతిగా మహాద్భుతాన్ని జరిగించి నన్ను, నా బిడ్డలను రక్షించిన యేసు ప్రభునికే సమస్త ఘనతా, మహిమ, ప్రభావం. ఆదే విధంగా దేవుడైన యేసు ప్రభువు ఏర్పరచుకొని నాలాంటి వారిని తన అమూల్యమైన ప్రార్ధనల ద్వారా ప్రతి నిమిషం కాపాడుతున్న దైవజనులు శాంతవర్ధన్ గార్కి నిండు కృతజ్ఞతలు. నాలాంటి అభాగ్యులకొరకు శాంతవర్ధన్ గారిని దేవుడు యింకా సంపూర్ణ సుఖ శాంతులతో, ఆరోగ్యంతో, దీర్ఘాయుష్షుతో దీవించి, నడిపించి వాడుకొని కాపాడును గాక!

ఇట్లు
ఒక సోదరి.

## 11.నా బిడ్డ అద్భుతఘడియ యువత పథకంలో వుంది కాబట్టి మెడిసిన్‌లో ఫ్రీ సీటు వచ్చింది.

నేను,నా బిడ్డ నిమిత్తం క్రమంగా **All Night Prayer** కు వచ్చాను. నాబిడ్డను అద్భుత ఘడియ యువత పథకం లో చేర్చాను.ఎలాగైనా సరే నా కుమార్తెకు మెడిసిన్‌లో ఫ్రీ సీటు రావాలని శాంతవర్ధన్ గారిచే ప్రార్ధన చేయించుకున్నాను. తప్పక మీ బిడ్డకు మెడిసిన్‌లో సీటు వస్తుందని శాంతవర్ధన్‌గారు ప్రార్ధించి చెప్పారు. ఫలితంగా మాబిడ్డకు కడప మెడికల్ కాలేజిలో సీటు లభ్యమైంది. దేవునికి స్తోత్రం. ఇదంతా దేవుని మహిమ, శాంతవర్ధన్ గారి ప్రార్ధనా ఫలితమని చెప్పక తప్పదు.

-శ్రీమతి. రాగలత, దొనకొండ.

# శక్తిచేతకాదు బలము చేతకాదు

"శక్తి చేతనైనను బలముచేతనైనను కాక నా ఆత్మ చేతనే ఈ పని జరుగునని



బిషప్ డా॥ M.S.శాంతవర్ధన్ గారు

## అనుభవ సాక్ష్యాలతో కూడిన దైవసందేశం

................

## (అల్లి బిల్లి ఆలోచనలు)

వాస్తవానికి నేనెప్పుడూ సువార్తికున్నవుతానని కలలో కూడా తలపోయలేదు. అలా కావడం నాకిష్టం లేదుకూడా. ఎందుకంటే మత మంటేనే అనేక బంధకాలు, అనేక అర్ధం పర్ధం లేని ఆంక్షలు, ఆదేశాలు, స్వేచ్ఛలేని జీవితం అని నేను భావించేవాన్ని. ఇక సువార్తికుడంటే ప్రతి వానికి లోకువే. వాన్ని వేయి కళ్లతో పరిక్షించి చూస్తూ, విమర్శిస్తూ కూల్చి వేయాలని చూస్తుంటారు. యేసు ప్రభువునుకూడా పరిసయ్యులు, మతనాయకులు నాశనం చేయాలని చూశారు.(లూకా 19:47). అప్పట్లో నేనెరిగిన సువార్తికులను చూస్తే కూడా చీదరపుట్టేది. కొంతమందికి సువార్త అంటేనే తెలియదు. బ్యాగులు తగిలించుకొని యాచించే వారుగావుండేవారు. అందరు కాదు, కొందరు. అందుకే నాకు Full time దేవుని సేవకునిగా వుండాలంటే ఇష్టపడేవాన్నే కాదు. Lecturer గా Job చేస్తూ అనేక సంవత్సరాలు సెలవుల్లో Loss of pay మీద వుంటూ అనేక దేశాలు తిరిగి ఉచితంగా సువార్తను ప్రకటించాను. చివరికి ఉద్యోగాన్ని వదలు కోవాలనే నిర్ణయానికి రాక తప్ప లేదు.

ఎందుకంటే మన జ్ఞానాన్ని బట్టీ మనం తీసుకొనే స్వంత నిర్ణయాలు మన కెప్పుడూ నష్టదాయకంగానే పరిణమిస్తాయ్. దేవుని చిత్తం తెలిసికూడా అలా చేయకుండా దేవుని చిత్తానికి విరుద్ధంగా యోనా వలే ప్రవర్తించినప్పుడు మనం అనేక దెబ్బలుతినాల్సి వుంటుందేమో.దేవుడు నేను రక్షింపబడిన వెంటనే నన్ను సంపూర్ణ సేవకు రమ్మని ఆదేశించాడు. అందుకు తగ్గ అవకాశాలనుకూడా ఇచ్చాడు.

**'కూలిపని చేయువారందరు మనోవ్యాధి పొందుదురు'(యెషయా19:10).** అనే వాక్యం ద్వారా నాతోప్రభువు స్పష్టంగా మాట్లాడి, ఎవరికోవూడిగం చేసి బ్రతుకుతూ మనసులో నిరంతరం శాంతి, సమాధానాలులేకుండా బ్రతకడమెందుకు? నాకుమారునిగా వుంటూ స్వతంత్రంగా నా పరిచర్యజరిగించి తండ్రి ఆస్తిలో కావలసినంతా తీసుకో. నా సమస్త స్వాస్థ్యాన్ని స్వతంత్రించుకో అంటే నేనువినలేదు. బుద్ధిహీనున్ని, అల్పవిశ్వాసిని. అందుకేనేను అన్ని రీతులుగా జీవితంలోచాలా కోల్పోయాను. ప్రస్తుతం నాకున్నది కేవలం second best ఏమోనని నా అనుమానం.

ఏదేమైనా ప్రభువు మన పట్ల తనకు గల చిత్తాన్ని బయల్పరుస్తాడు కానీ దానికి లోబడి తీరాలని ఎన్నడూ నిర్భందించడు. మానవునికిచ్చిన స్వయిచ్ఛాను సారం నడుచుకునే వీలును దేవుడెప్పుడూ తీసివేయడు. అందుకే ఆదాము,హవ్వలు నిషిద్ధ ఫలాన్ని తింటున్నప్పుడు వెళ్లి వారి చేతిలోని ఆ ఫలాన్ని దూరంగా లాగి పడవేయలేదు.

పోతే చిన్నప్పుడే తల్లినికోల్పోయి నిజమైన ప్రేమను రుచిచూడకపోవడం మూలాన దేవుని మీద చాలా గుర్రుగా వుండేవాన్ని. ఆయన ఎదురుగా నిలబడివున్నాడన్నట్లుగా వూహించి బహుగా దూషించేవాన్ని.

నీవేం చేయగలవు? నరకంలోపడవేయ గలవు.అంతే కదా?అంతకు మించి నీవేం చేయగలవు? నీ చేతిలోసర్వశక్తులున్నాయ్.మేం అశక్తులం కాబట్టి నీవలా నియంతృత్వ ధోరణిలో పెత్తనం చెలాయించగలవు. అదే అధికారం మాచేతుల్లో వుంటే?'అని ప్రశ్నించేవాన్ని. సాతాను అలా నా చేత పలికించేవాడు. నా మనసులో తిరుగుబాటు ధోరణిని రేకెత్తించేది అని గ్రహించలేక పోయాను. 13 సంవత్సరాల ప్రాయంలోనే దేవునికి విరుద్ధంగా దాదాపు సకల పాపాలు చేసినా ఆయన నన్ను శిక్షించలేదు.ఎంతగానోప్రేమించాడు. నన్ను సహించాడు. నేనింకా భక్తిహీనున్నైయ్యుండగనే నాకోసం మరణించాడు(రోమా5:6-8).ఇప్పుడు నా మనో నేత్రం వెలిగించబడి ఆయన అపారమైన ప్రేమను,అమూల్యమైన రక్తధారల ప్రభావాన్ని, ఆయన ప్రశస్థమైన ప్రాణ బలిదానాన్నిగూర్చి గ్రహించగలుగుతున్నాను. మన జ్ఞానానికి మించిందిదేవుని ప్రేమ(ఎఫెసి3:18-19).లేకపోతేయింత ఘోర పాపినైన నన్ను ప్రభువు ప్రేమించడమేంటి? ఆయన మహత్తరమైన

ప్రేమనుతెలుసుకోవడమే మనజీవిత లక్ష్యంగా వుండాలి.

ఒకవేళ నేనుచెడుతనమంతా మానివేసింతర్వాత నన్ను ప్రేమించడం ప్రారంభించాడా? లేదు,తన భవిష్యద్ జ్ఞానాన్ని (రోమా 8;29-30) నేను ఈ భూమ్మీద పడింతర్వాత ఎంతటి దుర్మార్గున్ని,అపవిత్రున్ని,అవినీతిపరున్ని, అవుతానో తెలిసి కూడా నన్ను తల్లి గర్భంలో పడక ముందే ఏర్పరచుకున్నాడు గదా! (యిర్మీయా1:4).ప్రభువా! ఇంత నికృష్టున్నైన నన్ను ఏర్పరచుకోవడంలోఏదైనా పొరపాటు జరిగిందేమో అంటుంటాను.

ఇటువంటి రీతిగా ప్రేమించడం కేవలం ప్రభునికి మాత్రమే సాధ్యం. కొన్ని ఘడియల్లోనే పరుగు పరుగునవెళ్లి తనను అప్పగించడానికి కుట్రచేయబోతున్న ఇస్కరియోతు యూదా పాదాలను తనవొడిలోనికి తీసుకొని ప్రేమతో అతని పాదాలుకడిగి శుద్ధిచేశాడంటేనే మనం ప్రభుని ప్రేమ ఎంత ప్రగాఢమైందో తెలుసుకోగలం. అస్సలు నానీతిని,పవిత్ర జీవితాన్ని బట్టి కాక తన ఎంపికను బట్టే ప్రభువు, తన పిలుపును బట్టే పరలోక తండ్రి మనలను తనకృప ద్వారా ఉచితంగా నీతిమంతులుగా తీర్చి మహిమ పరుస్తున్నాడు గదా?(రోమ8:29-30). అందుకే నేనుదేవుని ప్రేమను గూర్చి అనేకమైన పాటలువ్రాశాను.

కొన్ని సంవత్సరాల క్రితం మండు వేసవిలో నన్ను, మాబృందాన్ని వొకపెంతెకోస్తు పాస్టర్ గారు రేణిగుంట ప్రాంతంలో సభలకు ఆహ్వానించాడు. నేను నా బృందం తిరుపతిలోని వొక లాడ్జిలో మా ఖర్చులతో మేమే దిగి రేణిగుంటకు ప్రతిరోజు సాయంత్రం చల్లపూట వచ్చి సభలు జరిగిస్తామంటే ఆయనవొప్పుకోకుండా మమ్మల్నందరినీ ఖాళీగావున్న రేకులున్న వొకింట్లో దించాడు. ఒకరోజుమధ్యాహ్నం 2గంటలు దాటిపోయినా మాబృందానికి ఆయన భోజనం తేలేదు.పైన భయంకరమైన మండు వేసవిని బట్టి నెత్తిమీద రేకులు మిక్కుటమైన వేడిని మాతలల మీద కుమ్మరిస్తున్నందును బట్టి తడితువాళ్లు నెత్తిమీద వేసుకొని మాబృందంలోని సభ్యులంతా అల్లల్లాడిపోతుండగా,నిట్టూర్పులువిడుస్తుండగా నాకు చాలాకోపంవచ్చింది. మాస్వంత ఖర్చుతో మేము సదుపాయంగా ఏహోటల్లోనో, లాడ్జిలోనో దిగి, అక్కడే భోంచేస్తూ సాయంత్రం చల్లపూట మీటింగ్స్ కొస్తామంటే ఎంతమాత్రం వినక ఆ పాస్టర్ గారు ఈ రేకుల షెడ్‌లాంటి ఇంట్లో మమ్మును దించారు.అందులోనూ ఆకలితో మా బృందంలోనివారు సొమ్మసిల్లిపోతున్నారు. ఆ పాస్టర్ గారు యింత వరకూకనిపించలేదు,భోజనంకూడా పంపలేదని నేనుకూడా కోపంతోమండిపడ్తూ,ఆపాస్టర్‌గారొస్తే చీల్చి చెండాడాలని జేవురించిన మొఖంతో ఆకలి గొన్న సింహంలా ఆపాస్టర్‌గారి కొరకు కనిపెట్టసాగాను.అంతలోనే ఆత్మ స్వరం నాకు వినిపించింది. 'నీవు నాకెలా కనబడ్తున్నావో తెలుసా? బలురక్కసి చెట్లలో వల్లిపద్మంవలె వున్నావ్' అని వొక మెల్లని, చల్లని స్వరం వినబడగానే నేను ఫక్కున నవ్వాను. నా కోపం ఎగిరిపోయింది. అంతలోనే వొక మధుర స్వరం నా హృదిలో ప్రతిధ్వనించడం ప్రారంభించింది. నేను రాగంతీయడం ప్రారంభిం(దానిని వింటూ)చాను. ఆ రాగం మరచి పోతానేమో రికార్డు చేద్దామని Tape recorder తెమ్మంటే నా సిబ్బంది దాన్ని తేవడం మరచిపోయామని చెప్పారు. చాలా కోపం వచ్చింది. అయినా ప్రభునిమాట మళ్లీ గుర్తుకురాగానే కోపం ఎగిరిపోయింది. వెంటనే మా గాయని విక్టోరియాను, గిటారిస్ట్ కెనడీని(ఇప్పుడు లూథరన్ పాస్టర్‌గా గోదావరి జిల్లాల్లో ఎక్కడో పని చేస్తున్నాడను కుంటా) పిలిపించి కూర్చోబెట్టి ఆ రాగంలో పాట కూడా అల్లి పాడాను. అదొక యుగళ గీతం. ఆపాటే 'బలురక్కసి చెట్లలో వల్లిపద్మము' వలె అన్న పాట. ఆ సాయంత్రమే మా గాయని సభలో ఆ పాట పాడింది. తర్వాత ఎప్పటికో భోజనాలుతెచ్చిన పాస్టర్ గారిని చూసి కోపం రాలేదు కానీ జాలివేసింది. సంతోషంగా ఆయనను లోనికి ఆహ్వానించి చప్పట్లు కొట్టి పెద్దగానవ్వుతూ హడావిడి చేశాం.ఇది వ్రాస్తుండగనే నాకుటెలిఫోన్ వచ్చింది.(నవంబర్6,2010).రేపు తుఫానొస్తుందట కొండలు,కోనలు కొట్టుకుపోతాయాట. ఇప్పటికే ఈ శీతకాలం విడ్డూరంగా వానలు వరదలు వచ్చిఎంతో నష్టాన్ని కలుగజేశాయ్.తుఫాను రాకుండా ఎందుకు ప్రార్ధన చేయకూడదు?' అన్నారొక రిటైర్డ్ మెడికల్ సూపరిండెంట్ సహోదరి. 'సృష్టికర్తనువిడిచి సృష్టాన్ని పూజించే మానవాళికి, దేవుడు అప్పుడప్పుడూ యిలాంటి ఝుళక్కులుయిస్తుంటాడేమో అన్నాన్నేను. అయినా అంతరంగంలోని వ్యక్తితోమాట్లాడిం తర్వాత 'రేపు తుఫాను రాదు ఖచ్చితంగా' అని చుట్టూవున్నవారికి ప్రకటించాను.బయట ముంచుకొస్తున్న తుఫానువర్షాన్ని చూసింతర్వాత నా మాట విని బేలగా నావైపు చూశారు వారు. మన కళ్లముందు కనిపించే పరిస్థితుల కన్నా ఆత్మ స్వరాన్నే నమ్ముకోవాలి.రేపు మన ఆరాధన ఆరంభం నుండి ముగిసే వరకు వర్షం కురవడానికి వీల్లేదన్నాను. అలాగే జరిగింది. దేవునికి స్తోత్రం.కొన్ని సంవత్సరాలక్రితం జరిగిన సంఘటన నాకుగుర్తొచ్చింది.నేనప్పుడుఅమెరికాలోవున్నాను.ఆంధ్రప్రదేశ్‌లో భయంకరమైన తుఫానుసంభవించి అనేకులు మరణించారు.మహావృక్షాలు వ్రేళ్లతోసహాపెకలింపబడినేలకూలాయ్
ఆ సమయంలోనాకుటుంబం గుంటూరు కన్నావారితోట 2వ లైన్లోని వొక ప్రాచీన గృహంలో నివసిస్తోంది.

దాదాపు 70 సంవత్సరాల క్రితం ఆ గృహనిర్మాణం జరిగిందేమో. రోజూ దూలాల నుండి మట్టి పెల్లలు విరిగి పడ్తుండేవి. ఇంత భయంకరమైన తుఫానులో ఆ ఇల్లు కూలిపోవడం తథ్యం అనిపించి ఎంతోఆందోళనపడి ప్రార్థించాను. ఆత్మ స్వరం దేవదూతల్లో వొకరిని పిలిచి నీ ఇంటిని అక్కడ కాపాడే భాధ్యత వారికప్పగించు' అంటే ఆశ్చర్యపోయాను.

యేసునామంలో పిలువగానే వచ్చినదూతకు ఆ భాధ్యత అప్పజెప్పి పంపాను. నేను ఇండియాకు వెళ్లింతర్వాత నేల కూలిన వీధులలో కూలిన మహావృక్షాలను ఱంపాలతో కోస్తున్న దృశ్యాలు చూశాను. నేల మట్టమైన గృహాలను చూశాను.

నేనింట్లోనికి ప్రవేశించి మా ప్రాచీనమైన పెల్లలూడిపడే గృహం చెక్కు చెదరకుండా వుండడంచూసి బిగ్గరగా నవ్వి ప్రార్థించి దేవున్ని స్తుతించాను. భద్రత కలిగించి దూత గృహాన్ని అప్పగించి వెళ్ళిపోయాడు.నేను బిగ్గరగా నవ్వడం చూసి నాభార్య నన్ను ఎందుకు అలా నవ్వుతున్నారు? అని ప్రశ్నించింది.అందుకు ప్రతిగా నేను 'దేవదూతలు మనకు పరిచారకులు' అని చెప్పాను.(హెబ్రీ1:14). (సశేషం)

## మహిమశాల

గుంటూర్ నగర పరిసరాలలో విశాలమైన స్థలంలో 'మహిమశాల' అనే ఆధ్యాత్మిక కేంద్రాన్ని ప్రజలనిమిత్తం నిర్మించాలని, ఆత్మ నడుపుదల ద్వారా శాంతవర్ధన్‌గారు తలపెట్టారు. ఇందునిమిత్తం నడిపించబడినవారు తమ అమూల్య కానుకలను నేటి నుండి పంపి విస్తారమైన దైవాశీస్సులు పొందమనవి. పదివేల రూపాయలు, అంతకుపైగా యిచ్చిన పేర్లు కేంద్రంలోని కుడ్యముపై లిఖితవుతాయ్, మాచెక్కులు, డ్రాఫ్టులు Good news messengers పేర క్రింది అడ్రసుకు పంపండి.

Dr.M.S.Santhavardhan, Director,
Good news messengers,
Kannavari thota 4th line,
Guntur-522004 (A.P), India



## బైబిల్ టీచర్ (పరమ గీతోపదేశం)

కూర్పు : డా॥ ఎమ్మెస్ ఎస్వీ

నీపేరు పోయబడిన పరిమళ తైలముతో సమానము(పరమ1;3)

యేసు ప్రభుని పేరు హృదయ పరవశతను కలుగజేస్తుంది. దుర్గంధాన్ని మనం సహించలేము.దుష్టుల పేరు ఆరీతిగా వినగానే వెగటును కలిగిస్తుంది. అయితే సిలువపై తన ప్రాణాన్ని మన రక్షణ నిమిత్తం ధారవోసిన పేరు పై నుండి పోయబడిన బహువిలువైన,మధురపరిమళాలను వెదజల్లి ఆత్మలను ఆదరించి పరవశింపచేసి యింకా యింకా మనస్ఫూర్తిగా ఆయనపొందును ఆశించే దివ్యనామంగా వుంటోంది.

### యేసు ప్రభుని పేరుకు 7 విశిష్టతలు వున్నాయ్

1. అది లోకంలోని అన్ని నామములకన్నా పై నామం.
2. యేసు నామంలోతప్ప మరెవ్వరి నామంలో పాపికి రక్షణ లేదు.(అపొ.కార్య.4:12).
3. యేసునామమందు విశ్వాసముంచు వాడెవడో వాడు కేవలం ఆయన నామం మూలంగానే (తనభక్తిని, శక్తిని బట్టికాదు) పాపక్షమాపణ పొందుతాడు.(అపొ.కార్య.10:43).
4. యేసు నామమందలి విశ్వాసం మూలంగానే రోగికి స్వస్థత లభ్యమవుతుంది.(అపొ.కార్య.6,16).
5. యేసునామమందు మనకు దయ్యాలు లోబడి తీరాలి (లూకా10:17).
   సమాధాన కర్తయైన దేవుడు సాతానును మన కాళ్లక్రింద చితకద్రొక్కిస్తాడు. (రోమ16:20).
6. యేసుప్రభుని నామంలో మనమేమి అడిగినా ప్రభువు మనకు దాన్ని దయచేస్తాడు (యోహాను14:13-14,16:24).
7. యేసుప్రభుని నామంలో మనమేంచేసినా, పరిశుద్ధులకు ఉపచారంచేసినా, పేదలకు మేలుచేసినా తప్పక మన దేవుడు మరువక పరలోకంలో, భూలోకంలో మన ఫలాన్ని అధికం చేస్తాడు.(హెబ్రీ 6:10).